ఒంగోలు ఎద్దుల బల ప్రదర్శన



- నీలకంఠేశ్వర జాతరలో పోటీలు
- ప్రారంభించిన ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి
- పాలపళ్ల సైజు విభాగంలో..

ఎమ్మిగనూరు, జనవరి 16(ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణంలో వీవర్స్ కాలనీ మైదానంలో గురువారం అంతర్రాష్ట్ర ఒంగోలు ఎద్దుల బండలాగుడు బలప్రదర్శన పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా బీవీ మాట్లాడుతూ జాతర సందర్భంగా రైతు సంబరాలు నిర్వహిస్తున్నామన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఎద్దుల బలప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నామన్నారు.ఎమ్మిగనూరు నియోజకవర్గ అభివృద్ధిని పద్మశ్రీ మాచాని సోమప్ప తరువాత తన తండ్రి మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారన్నారు. అదే తరహాలో తాను సీఎం చంద్రబాబు ఆశీస్సులతో అభివృద్ధి చేస్తున్నానని అన్నారు. రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం గురురాఘవేంద్ర ప్రాజెక్టులో యంత్రాలను ఎత్తుకెళ్లినా అడిగే నాథుడే లేక పోయారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జీఆర్పీకి మరమ్మతు చేసి సాగునీరు అందించేందుకు నిధులు మంజూరు చేయించామన్నారు. రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. ఎద్దుల పోటీలే కాక యువకులకు ఫుట్ బాల్, కబడ్డీ, వాలీబాల్, బ్యాట్మిటన్, క్రికెట్ పోటీలను సైతం నిర్వహిస్తున్నామన్నారు. పోటీల్లో పాల్గొని తమ ఉత్సాహాన్ని ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు భాస్కర్, రామదాసు గౌడ్, ఈరన్న గౌడ్, విరూపాక్షి రెడ్డి, చెన్నారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మహేంద్ర బాబు, సోమేశ్వర రెడ్డి, కాశీం వలి, మాజీ ఎంపీపీ వాల్మీకి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి



పోలీసుల బందోబస్తు

మొదటి రోజు 19 జతల ఎద్దులు: అంతర్రాష్ట్ర ఒంగోలు ఎద్దుల బలప్రదర్శన పోటీల్లో కర్నూలు, నంద్యాల, తెలంగాణలోని గద్వాల ప్రాంతాల నుంచి 19 జతల 4 పాలపళ్ల సైజు ఎద్దులు పాల్గొన్నాయి. ఇందులో నందికొట్కూరు తాలుకా అలగనూరుకు చెందిన రేలిమేడమ్ ఎద్దులు నిర్ణీత సమయంలో 5415.5 అడుగుల దూరం బండలాగి మొదటి బహుమతి రూ. 35 వేలు కైవసం చేసుకున్నాయి. అలాగే నందికొట్కూరు నియోజకవర్గం కొణిదేల గ్రామానికి చెందిన దండు రైడర్స్ దండు శకుంతలమ్మ ఎద్దులు 5388.2 అడుగుల దూరం లాగి ద్వితీయ బహుమతి రూ. 25వేలు సొంతం చేసుకున్నాయి. నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన నాగేంద్ర, కడప జిల్లా దువ్వూరు మండలం దాసరి పల్లి గ్రామానికి చెందిన దేవరాజు నాయుడు వృషభాలు 5152 అడుగుల దూరాన్నిలాగి మూడో బహుమతి రూ. 15వేలు గెలుచుకున్నాయి. కర్నూలు జిల్లా కోడుమూడు తాలుకా లద్దగిరి గ్రామానికి చెందిన కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ఎద్దులు 4978.8 అడుగుల దూరాన్ని లాగి నాలుగో బహుమతి రూ. 10వేలు గెలుచుకోగా, తెలంగాణలోని గద్వాల జిల్లా ఉండవల్లి మండలం కంచుపాడు గ్రామానికి చెందిన వడ్డెమాను అంజిరెడ్డి ఎద్దులు 4941.5 అడుగుల దూరం లాగి ఐదో బహుమతి రూ. 5వేలు గెలుచుకున్నాయి.

భారీగా తరలివచ్చిన రైతులు, ప్రజలు : ఎద్దుల బలప్రదర్శన పోటీలను తిలకించేందుకు ఎమ్మిగనూరు పట్టణం నుంచే కాక చుట్టు ముట్టు గ్రామాలనుంచి ప్రజలు, రైతులు, మహిళలు పెద్దఎత్తున తరలివచ్చారు. దీంతో పోటీలు జరిగే వీవర్స్ కాలనీ మైదానం జనంతో కళకళలాడింది.





ఎద్దుల పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి



బండలాగుతున్న కర్నూలు జిల్లా సుంకేశ్వరి గ్రామానికి చెందిన ఎద్దులు

తాగునీటి సమస్యపై దృష్టి

- ముందస్తు చర్యలతో సమస్యలకు బ్రేక్
- నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు
- రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్
- వివిధ శాఖల పురోగతిపై సమీక్ష

కర్నూలు, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య ఆహారశుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ అధికారులను ఆదేశించారు. కర్నూలు నగరంలోని ప్రభుత్వ అతిథి గృహంలో గురువారం వివిధ శాఖల పనితీరు, చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ పి.రంజిత్ బాషా అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ప్రధానంగా వేసవిలో తాగునీటి సమస్య రాకుండా ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశాలు జారీ చేశారు. నియోజకవర్గాల వారీగా ఎన్ని రోజులకు సరిపడా నీటి నిల్వలు ఉన్నాయి. నీటి రవాణా చేసే గ్రామాలు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లుపై చర్చించారు. అలాగే పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన రోడ్లు తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలని, నిర్లక్ష్యం చేస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.



సమీక్ష సమావేశంలో కలెక్టర్ రంజిత్‌బాషా, మంత్రి టీజీ భరత్, ఎస్పీ బిందుమాధవ్



హాజరైన వివిధ శాఖల జిల్లా అధికారులు

పక్కా ప్రణాళిక ఉండాలి

సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ ఎంతో ముందు చూపుతో రాష్ట్రాన్ని దేశంలో నెంబర్-1 స్థానంలో నిలిపేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. అదే తరహాలో జిల్లాలో అధికారాలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పక్కా ప్రణాళికతో జిల్లా ప్రగతికి పాటు పడాలని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధిపై ప్రణాళికలు ఇస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామన్నారు. ముఖ్యంగా సాగునీటి ప్రాజెక్టులపై ప్రాధాన్యత పరంగా ఏమి చేయాలో ఇరిగేషన్ ఇంజనీర్లు ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. పత్తికొండ మండలం పుచ్చకాయలమడ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీలకు సంబంధించిన పనులు పెండింగ్‌లో ఉంటే ఆ వివరాలు ఇస్తే రాష్ట్ర అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామన్నారు.

'పల్లె పండుగ'లో ప్రథమం

పల్లె పండుగ పనుల్లో కర్నూలు జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉందని కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. వివిధ గ్రామాల్లో పంచాయతీరాజ్ శాఖ పర్యవేక్షణలో 830 పనులు మంజూరు చేస్తే ఇప్పటికే 758 పనులు పూర్తి చేశాం. 91 శాతం పురోగతితో కర్నూలు జిల్లా రాష్ట్రంలో నెంబర్-1 స్థానంలో ఉందన్నారు. రోడ్లు భవనాల శాఖ పరిధిలో 1074 కిలోమీటర్లు మంజూరు చేస్తే 884 కిలోమీటర్లు ప్యాచ్‌వర్క్ పనులు పూర్తి చేశామన్నారు. వివిధ మున్సిపాలిటీల్లో రోడ్లు, గుంతలు పూడ్చే పనులు జరుగుతున్నాయనీ, జనవరి ఆఖరులోగా ఆ పనులు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, ఎస్పీ జి.బిందుమాధవ్, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డీఆర్వో వెంకట నారాయణమ్మ, జడ్పీ సీఈవో నాసరరెడ్డి, రోడ్లు భవనాల శాఖ ఎస్ఈ మహేశ్వరరెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ రామచంద్రారెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ ఉమాపతి, కార్పొరేషన్ కమిషనర్ రవీంద్రబాబు, డీఈవో శామ్యూల్ పాల్, జలవనరుల శాఖ ఎస్ఈ బి.బాలచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మద్దతు ధరను మించి..!

పుంజుకున్న పత్తి.. క్వింటం రూ.7,632



విక్రయానికి వచ్చిన పత్తి దిగుబడులు

ఆదోని అగ్రికల్చర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో పత్తి ధరలు మళ్లీ పుంజుకుంటున్నాయి. గురువారం పత్తి ధర క్వింటా గరిష్టంగా రూ.7,632 పలికింది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు మించి క్వింటాకు రూ.100పైగా ధర పెరిగింది. పత్తి ధరలు పెరుగుతుం డడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో దూది, పత్తి గింజల ధరలు పెరగడంతో స్థానిక పరిశ్రమలకు చెందిన పత్తి వ్యాపారులు పోటీపడి టెండర్లు దాఖలు చేసి కొనుగోలు చేస్తున్నారు. దీంతో ఆదోని మార్కెట్‌లో పత్తి నిల్వలు వేగంగా అమ్మకాలు జరుగుతున్నాయి. గురువారం 1,785 క్వింటాళ్ల పత్తి విక్రయానికి రాగా వాటి కనిష్ఠ ధర రూ.5,580, గరిష్ఠ ధర రూ.7,632, మధ్యస్థంగా ధర రూ.7,389 పలికింది.

రహదారి భద్రతపై అవగాహన కల్పించండి

కలెక్టర్ రంజిత్ బాషా

కర్నూలు కలెక్టరేట్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): రహదారి భద్రతపై వాహనదారులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మంది రంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్స వాలు-2025కు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 16 నుంచి ఫిబ్రవరి 15 వరకు నిర్వహించే రోడ్డు భద్రత మాసో త్సవాలలో భాగంగా వాహనదారులు, ప్రజలు విద్యార్థులను భాగస్వామ్యం చేసి రహదారి భద్రతలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంపూర్ణ అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్ర మంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, అదనపు ఎస్పీ అడ్మిన్ హుశేన్‌పీరా, ఉప రవాణా కమిషనర్ శాంత కుమారి, డీఆర్వో వెంకట నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

రిపబ్లిక్ డేను ఘనంగా నిర్వహించాలి

కర్నూలు కలెక్టరేట్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గణతంత్ర వేడుకల ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు, ప్రజాప్రతినిధులకు ఆహ్వానాలు పంపాలని, సీటింగ్ తదదితర ఏర్పాట్లను చేయాలని ఆర్డీవోను ఆదేశించారు. ఎక్కువ సేపు పిల్లలు ఎండలో నిలబడకుండా 30 నుంచి 45 నిమిషాలలోపు సాంస్కృతిక కార్యక్రమాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని డీఈవోను ఆదేశించారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించిన శకటాలు, స్టాళ్ల ఏర్పాటును ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలన్నారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, ఏఎస్పీ హుశేన్ పీరా, డీఆర్వో వెంకట నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు

పోలీసుల అదుపులో ప్రధాన సూత్రధారి

ఆదోని, జనవరి16 (ఆంధ్రజ్యోతి): వివాదాస్పద రిజిస్ట్రేషన్‌ను అధికారులు ఎట్టకేలకు రద్దు చేశారు. ఆదోని మండలం మండగిరి పంచాయతీ పరిధిలోని 321-ఏ సర్వే నెంబర్‌లోని 6.51 ఎకరాల స్థలం అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసినట్లు సబ్ రిజిస్ట్రార్ అరుణ్ కుమార్ గురువారం వెల్లడించారు. భూ యజమాని ఎగ్గటి ఈశ్వరప్ప బతికుండగానే డెత్ సర్టిఫికెట్ సృష్టించి, ఆధార్ కార్డు మార్పు చేసి తనే భూ యజమాని ఆముదాల భాస్కర్ మరొకరి పేరు మీద సదరు సర్వేనెంబర్ 321-ఏ లోని రూ.35కోట్ల విలువ చేసే భూమిని గత డిసెంబరు 31న రిజిస్ట్రేషన్ చేశారు. అసలు యజమాని ఎగ్గటి ఈశ్వరప్ప తన కుమారులతో కలిసి రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లి అక్రమ సబ్ రిజిస్ట్రార్‌ను నిలదీశారు. దీనిపై రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లోనూ కేసు నమోదు చేశారు. ఇప్పటికే పలువురిని అరెస్టు చేయగా అసలు సూత్రధారి అముదాల భాస్కర్‌ను పోలీసులు అదుపులో తీసుకొని విచారణ చేపట్టినట్లు తెలిసింది. నకిలీ డాక్యుమెంటుతో రిజిస్ట్రేషన్ చేసిన సబ్ రిజిస్ట్రార్ హాజీమీయాను మాత్రం ఇప్పటివరకు పోలీసులు అరెస్టు చేయలేదు. హాజీమీయా అరెస్టు అయితే అక్రమ రిజిస్ట్రేషన్ వెనుక ఉన్న వారి బండారం బయటపడుతుందన్న ఉద్ధేశంతోనే ఆయన్ను అరెస్టు చేయడం లేదంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారంలో కొంతమంది రాజకీయనాయకుల ప్రమేయం ఉందని, అందుకే సస్పెండయిన సబ్ రిజిస్ట్రార్‌ను అరెస్టు చేయడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.



భాస్కర్ సంతకంతో కూడిన డాక్యుమెంట్ ఇదే

జాతరలో దొంగల హల్‌చల్

వివరాలు 7లో...

ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులకు 199 దరఖాస్తులు

కర్నూలు హాస్పిటల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): వైద్యఆరోగ్య శాఖలో ఖాళీగా ఉన్న ఐదు ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులకు 199 దరఖాస్తులు వచ్చినట్లు డీఎంహెచ్ఓ డాక్టర్ పి.శాంతికళ వెల్లడించారు. గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు దరఖాస్తులను స్వీకరించి ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు తెలిపారు. దరఖాస్తులను పరిశీలించి త్వరలో ప్రొవిజనల్ జాబితాను విడుదల చేస్తామని డీఎంహెచ్ఓ తెలిపారు.

విహంగ కిలకిలలు..





తుంగభద్ర నదీ తీరం నుంచి ఆహారాన్వేషణకు పక్షుల పయనం

పక్షుల కిలకిలారావాలతో తుంగభద్ర నదీతీరం పులకరిస్తోంది. నిశ్శబ్దంగా ఉన్న నదీతీరం గురువారం సూర్యోదయం వేళ పక్షుల కొత్త రాగాలతో సందడిగా మారింది. గుంపులుగా పక్షులు సొంతగూటి నుంచి ఆహారాన్వేషణకు పయనమయ్యాయి. ఆ సమయంలో మధురమైన పక్షుల కూతలను నగర వాసులు వింటూ ఆహ్లాదాన్ని పొందుతున్నారు. ఏదిఏమైనా పక్షుల జీవన విధానం మానవులకు సహనాన్ని, శ్రమను, స్వేచ్ఛను నేర్పుతాయి. పక్షుల కదలికలు, జీవన శైలి పర్యావరణ పరిస్థితులపై స్పష్టమైన సంకేతాలు ఇస్తాయి.

- కర్నూలు రూరల్ (ఆంధ్రజ్యోతి).



సూర్యోదయం వేళ గూటిపై పక్షులు



ఫొటోలు: స్టాఫ్ ఫొటోగ్రాఫర్, ఆంధ్రజ్యోతి, కర్నూలు



టెలికాం రంగానికి ప్రభుత్వ సహకారం

- నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి
- ముగిసిన బీఎస్ఎన్ఎల్ టెలికాం అడ్వైజరీ కమిటీ సమావేశం



మాట్లాడుతున్న నంద్యాల, కర్నూలు ఎంపీలు బైరెడ్డి శబరి, బస్తిపాటి నాగరాజు

కర్నూలు న్యూసిటీ, జనవరి 16(ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా టెలికాం రంగానికి బీజేపీ ప్రభుత్వం ఎంతో సహకరిస్తున్నదని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ కర్నూలు బిజినెస్ ఏరియా టెలికాం అడ్వైజరీ కమిటీ సమావేశం (2024-2026)కు సంబంధించి మొదటి సమావేశం గురువారం బీఎస్ఎన్ఎల్ సమావేశ భవనంలో ప్రిన్సిపాల్ జనరల్ మేనేజర్ జి. రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఉమ్మడి జిల్లాల నుంచి కమిటీ సభ్యులుగా ఎన్నికైన వారిని ఎంపీలు అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీ శబరి మాట్లాడుతూ నంద్యాల పార్లమెంటు నియోజకవర్గంలో టెలికాం సేవలను అభివృద్ధి చేస్తామన్నారు. ప్రధానంగా రోళ్ళపాడులాంటి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పర్యాటక ప్రాంతంలో మొబైల్ టవర్లను త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ బీఎస్ఎన్ఎల్‌కు, ప్రజలకు మధ్యవర్తిత్వం వహించి టెలికాం సేవలు అభివృద్ధి చేయడానికి అవకాశం లభించిందన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ కే. రాజేశ్వరరావు, ఐఎఫ్ఏ డి. శ్రీలత, ఏజీఎం ఆపరేషన్ శ్రీనివాసరావు, ఏజీఎం అడ్మిన్ వి. శ్రీనునాయక్, జోన్ ఏజీఎం జి. నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

డిప్లమా ఫార్మసీలో స్పాట్ అడ్మిషన్లు

కర్నూలు ఎడ్యుకేషన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ఎస్‌జీపీఆర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ ఫార్మసీ కళాశాలలో ఖాళీగా ఉన్న డిప్లమా ఫార్మసీ సీట్లకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎంవీఎస్ఎస్ ప్రసాద్ గురువారం తెలిపారు. ఇంటర్మీడియట్ ఎంపీసీ/బైపీసీలో పాసైన విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. బాల బాలికలకు వేర్వేరు ప్రత్యేక హాస్టళ్లు ఉన్నాయన్నారు. అర్హతగల వారు ఈ నెల 22వ తేదీలోపు అన్ని ధృవపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు కే. రామకృష్ణయ్య 8074232785, డా. హెచ్‌ఎం సుధీర్ కుమార్ 9963541557 సెల్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

22న రంగోత్సవం పోటీలు

కర్నూలు ఎడ్యుకేషన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, కేంద్రీయ, నవోదయ రెసిడెన్షియల్స్ పాఠశాలల్లో 6 నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు ఈ నెల 22వ తేదీన తాండ్రపాడు డైట్ కళాశాలలో జిల్లా స్థాయి రంగోత్సవం పోటీలు జరుగుతున్నట్లు ప్రిన్సిపాల్ జనార్దన్ రెడ్డి తెలిపారు. విజేతలైన విద్యార్థులకు సర్టిఫికెట్, మెమెంటోలు ప్రదానం చేస్తారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాల గురించి క్విజ్ పోటీ, డ్రాయింగ్ కాంపిటీషన్ భారత స్వాతంత్ర సమరయోధుల చిత్రాలు, చేతిరాత పోటీలు, రంగోలి పోటీలు, పంజాబీ, ఏపీ ఫోక్ డ్యాన్స్ కంపిటీషన్, డిజిటల్ కొలాజ్, స్లోగన్ రచనలు, రోల్‌ప్లే అంశాల్లో పోటీలు జరుగుతాయన్నారు. ఒక పోటీలో పాల్గొనేవారు మరో పోటీలో పాల్గొనకూడదన్నారు. ప్రథమ బహుమతి పొందిన విద్యార్థులు ఈ నెల 24వ తేదీన విజయవాడలో రాష్ట్ర స్థాయి రంగోత్సవ పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందన్నారు.

7వ రోజు 229 మంది ఎంపిక



లాంగ్ జంప్ చేస్తున్న దృశ్యం

కర్నూలు క్రైం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): పోలీసు కానిస్టేబుళ్ల నియామక దేహదారుఢ్య పరీక్షలు గురువారం 7వ రోజు కొనసాగాయి. స్థానిక ఏపీఎస్‌పీ రెండో బెటాలియన్‌లో నిర్వహించే ఈ పరీక్షలకు ఎస్పీ జి. బిందుమాధవ్ హాజరై పర్యవేక్షించారు. ఈ పరీక్షకు 600 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా.. 320 మంది బయోమెట్రిక్‌కు హాజరయ్యారు. వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత ఎత్తు, ఛాతీ ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు. అనంతరం ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్టులు 1600 మీటర్ల పరుగు పరీక్షలో 251 మంది అర్హత సాధించారు. 100 మీటర్ల పరుగులో 154 మంది అర్హత సాధించారు. లాంగ్‌జంప్‌లో 225 మంది అర్హత సాధించారు. కానిస్టేబుల్ మెయిన్స్ పరీక్షకు 7వ రోజు 229 మంది అర్హత సాధించారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు కమాండెంట్ సదరన్ రీజియన్ మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుశేన్ పీరా, ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, డీఎస్పీలు, సీఐలు, ఆర్‌ఐలు, ఎస్‌ఐలు, ఆర్‌ఎస్‌ఐలు, డీపీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వీవోఏ ఆత్మహత్యాయత్నం

బేతంచెర్ల, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామానికి చెందిన వీవోఏ లక్ష్మీదేవి తనను విధుల నుంచి తొలగించారన్న సమాచారం తెలిసిన వెంటనే విష ద్రావణం తాగి ఆత్మహత్యయత్నం చేశారు. ఈ సంఘటన గురువారం జరిగింది. వెలుగు కార్యాలయంలో వీవోఏల సమావేశాన్ని గురువారం ఏటీఎం మధు సుదర్శనగౌడు నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామానికి చెందిన మద్దిలేటి స్వామి గ్రామ సంఘం వీవోఏ లక్ష్మీదేవితో పాటు మరో 29 మందిని ప్రభుత్వం తొలగించిందని ఏపీఎం మధు సుదర్శన్‌గౌడు, వెలుగు సీసీ మహేశ్వరి తెలిపారు. దీంతో లక్ష్మీదేవి వెంటనే బయటికి వెళ్లి విష ద్రావణం తాగి కార్యాలయం ముందు ఆత్మహత్యయత్నానికి పాల్పడి అక్కడే సొమ్మసిల్లి పడిపోయారు. ఇది గమనించిన వీవోఏలు ఆమెను బేతంచెర్ల ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

పాత్రికేయ రుషి మానుకొండ చలపతిరావు



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

కర్నూలు రాజ్‌విహార్ సర్కిల్, జనవరి 16, (ఆంధ్రజ్యోతి): నమ్మిన విలువల కోసం నిరంతర శ్రామికుడిలా విశేష కృషి చేసిన పాత్రికేయ రుషి మానుకొండ చలపతిరావు అని వక్తలు కొనియాడారు. గురువారం టీజీవీ కళాక్షేత్రంలో భారతీయ జర్నలిజం ధృవతార మానుకొండ చలపతిరావు అనే పుస్తకాన్ని సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, సాహితీవేత్త చంద్రశేఖర్ కల్కూర అవిష్కరించారు. ఈ సందర్భంగా ది ఫెడరల్ ఆంగ్ల పత్రిక సంపాదకుడు జింకా నాగరాజు మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమంలో జర్నలిస్టుగా రాణించి, అధికారం, పదవులు ఎంతో దగ్గరగా వచ్చినా వాటి నీడను సైతం తన మీద పడకుండా జాగ్రత్తపడ్డ గొప్ప వ్యక్తి మానుకొండ చలపతిరావు అని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మభూషణ్ పురస్కారాన్ని సైతం సున్నితంగా తిరస్కరించిన మహనీయుడు ఆయన అని గుర్తు చేశారు. పుస్తక రచయిత ఆకుల అమరయ్య మాట్లాడుతూ పాత్రికేయంలో మొదటి తరాన్ని ముందుండి నడిపించిన మానుకొండ చలపతిరావు వర్తమాన పాత్రికేయులకు దిక్సూచి, ఆదర్శనీయుడని కీర్తించారు. ఆయన కృషి వల్లనే ప్రాతికే య రంగంలో సంస్కరణలు జరిగి, 1955 చట్టం, వేతన బోర్డుల ఏ ర్పాటు జరిగిందన్నారు. కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మా ట్లాడుతూ సమాజ నిర్మాణంలో పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకమని, పాతతరం లో విలువలు కల్గిన పాత్రికేయులు నేటికీ స్ఫూ ర్తిగా నిలుస్తారని చెప్పారు. చంద్రశేఖర్ కల్కూర మాట్లాడు తూ వ్యక్తిగత సమస్యలు, సంక్షేమం తప్ప, వ్యక్తిగత ప్రయోజనాలు కోరుకోని నిస్వార్థ సేవకుడు మానుకొండ చలపతిరావు అని తెలిపారు.

వాహనం దూసుకెళ్లి మహిళకు తీవ్ర గాయాలు

జీపు వదిలేసి పరారైన యువకుడు

నంద్యాల క్రైం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వీసీ కాలనీలో ఓ మహిళ తన ఇంటిముందు మెట్లపై కూర్చొని ఉండగా ఓ వాహనం ఆమెపై నుంచి దూసుకెళ్లడంతో ఆమె తీవ్రంగా గాయపడిన ఘటన గురువారం చోటుచేసుకుంది. మద్యం మత్తులో ఉన్న ఒక యువకుడు బొలెరో వాహనాన్ని డ్రైవింగ్ చేసినట్లు తెలుస్తోంది. మహిళను ఢీకొట్టిన అనంతరం సదరు యువకుడు వాహనాన్ని ప్రమాద స్థలంలోనే వదిలి పరారైనట్లు సమాచారం. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సుశీలమ్మను స్థానికులు హుటాహుటిన నంద్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం వైద్యులు కర్నూలుకు తరలించినట్లు సమాచారం. కాగా ప్రమాదానికి కారణమై పరారైన యువకుడి కోసం గాలిస్తున్నామని ట్రాఫిక్ ఎస్ఐ మధుసూదన్ తెలిపారు.

చెట్టును ఢీకొట్టిన ద్విచక్ర వాహనం.. ఒకరి మృతి

నంద్యాల క్రైం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): నంద్యాల మండలం కానాల గ్రామం వద్ద గురువారం మోటార్‌సైకిల్ చెట్టుకు ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందారు. ఎస్ఐ గంగయ్య తెలిపిన వివరాలివీ.. గోస్పాడు మండలం చింతకుంట గ్రామానికి చెందిన జనార్దన్‌రెడ్డి అనే వ్యక్తి పనిమీద ద్విచక్ర వాహనంపై నంద్యాలకు వస్తుండగా కానాల గ్రామం వద్దకు రాగానే లో బీపీ కారణంగా స్పృహ కోల్పోవడంతో వాహనం అదుపు తప్పి రోడ్డుపక్కనే ఉన్న చెట్టుకు బలంగా ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. గుర్తించిన స్థానికులు వెంటనే ఆయనను నంద్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారని ఎస్ఐ తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

పెరుగుతున్న సైబర్ మోసాలు ..

- నష్టపోతున్న అమాయక ప్రజలు
- తాజాగా తిమ్మనాయినిపేటలో ఘటన

కొలిమిగుండ్ల, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : సైబర్ నేరగాళ్లు రోజు రోజుకూ రెచ్చిపోతున్నారు. ఒకప్పుడు నగరాలకే పరిమితమైన సైబర్ మోసాలు నేడు గ్రామీణ ప్రాంతాలకు ఎగబాకాయి. గ్రామాల్లో అమాయక ప్రజలే లక్ష్యంగా మోసగాళ్లు సైబర్ క్రైమ్‌కు పాల్పడుతున్నారు. గ్రామాల్లో వివిధ రకాల నగదు చెల్లింపు యాప్‌లు, బ్యాంకు లావాదేవీల్లో వివిధ వర్గాల వారికి ఎదురవుతున్న సమస్యలను తెలుసుకొని, వాట్సాప్ కాల్స్, వీడియో కాల్స్ ద్వారా సంప్రదిస్తారు. వారిని మాటల్లో పెట్టి క్షణాల్లో వారి ఖాతాల్లోని నగదును లాగేస్తున్నారు. గత నెల రోజుల వ్యవధిలోనే కొలిమిగుండ్ల మండలంలో 10మంది వరకు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకొని నగదు కోల్పోయిన ఘటనలు చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. తాజాగా తిమ్మనాయినిపేటకు చెందిన ఓ వ్యక్తి గుర్తు తెలియని వీడియో కాల్ రీసీవ్ చేసి తన ఖాతాలోని రూ.33 వేలు నష్టపోయి లబోదిబోమంటున్నాడు. సైబర్ క్రైమ్ విభాగానికి ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నాడు. గత కొన్ని రోజుల క్రితం కనకాద్రిపల్లె, అంకిరెడ్డిపల్లె, కొలిమిగుండ్ల గ్రామాల్లో సైతం ఇలాంటి ఘటనలు చోటు చేసుకున్నాయి.

టీడీపీ కార్యకర్తపై వైసీపీ నాయకుల దాడి

- అడ్డుకోబోయిన తండ్రిపై కూడా..
- ఆరుగురిపై కేసు

మహానంది, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మసీదుపురంలో బుధవారం అర్ధరాత్రి మద్యం మత్తులో వైసీపీ నాయకుడు, ఎంపీటీసీ మల్లికార్జునరెడ్డితో పాటు ఐదుగురు వైసీపీ నాయకులు అదే గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త తలారి శివపై దాడి చేయడంతో ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామ్మోహన్‌రెడ్డి గురువారం తెలిపారు. గ్రామానికి చెందిన ఎంపీటీసీ మల్లికార్జునరెడ్డి మద్యం మత్తులో అతనితో పాటు లింగారెడ్డి, నాగమల్లేశ్వరరెడ్డి, హరినాథ్‌రెడ్డి, ఫణీంద్రారెడ్డి వడ్డే పల్లవు మల్లికార్జున ఇంటి సమీపంలోని శివ ఇంటిపై దాడి చేసి ఘర్షణ పడ్డారు. అంతేకాక దాడిని అడ్డుకోబోయిన శివ తండ్రి చిన్న పెద్దన్నపై కూడా దాడి చేసి గాయపర్చినట్లు చెప్పారు. విషయం తెలుసుకొన్న టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి నరాల చంద్రమౌళీశ్వరరెడ్డి బాధితులను పరామర్శించారు. నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శివ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు

ఉప్పర్లపల్లిలో రాతిదూలం పోటీలు




పోటీలు ప్రారంభిస్తున్న టీడీపీ తుగ్గలి నాగేంద్ర

తుగ్గలి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మౌలాలి స్వామి ఉరుసు ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన రాతిదూలం పోటీలు పోటాపోటీగా జరిగాయి. గురువారం తుగ్గలి మండల పరిధిలోని ఉప్పర్లపల్లిలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకట్రాముడు రాతిదూలం పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలా గ్రామీణ పోటీలు, రాతి దూలం పోటీలు నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ పోటీలకు 13 జతల ఎద్దులు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో గెలుపొందిన వృషభాల యజమానులకు మొదటి నుంచి వరుసగా 5 బహుమతులు రూ.30వేలు, రూ.20వేలు, రూ.15వేలతో పాటు మరో మూడు బహుమతులను దాతలు అందించారు. ఈ పోటీల్లో పాల్గొన్న వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు అప్పా వేణుగోపాల్, వెంకటస్వామి, శ్రీనివాసులుగౌడు, జగన్మోహన్, పోస్టు వెంకటేశ్, ప్రసాద్, విశ్వనాథ్, సుధాకర్‌రెడ్డి, కంబగిరి, నారాయణస్వామి తదితరులు ఉన్నారు.

పాలస్తీనా ప్రజలకు అండగా ఉందాం

పుస్తకావిష్కరణ సభలో వక్తలు



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సాహితీవేత్తలు

కర్నూలు (కల్చరల్), జనవరి 16 (ఆంధ్రజ్యోతి): పాలస్తీనా- ఇజ్రాయిల్ యుద్ధాన్ని రెండు దేశాల మధ్య యుద్ధంగా చూడకూడదని ప్రపంచంలో జరుగుతున్న సామ్రాజ్యవాదానికి ప్రతిబింబంగా చూడాలని, ఈ నేపథ్యంలో పాలస్తీనా ప్రజలకు అండగా మేధావులు, కవులు, కళాకారులు గళం విప్పాలని వక్తలు పిలుపు నిచ్చారు. గురువారం ఉదయం నగరంలోని బావర్చి ఫంక్షన్ హాల్‌లో కవి చౌశా రచించిన 'బిసాన్ ఓవ్ డా' పుస్తకాన్ని ఆర్థిక శాస్త్ర విశ్రాంత అధ్యాపకుడు డా. మన్సూర్ రెహి మాన్ ఆవిష్కరించారు. నంది అవార్డు గ్రహీత మహ్మద్ మియా సభ అధ్యక్షతన జరిగిన ఈ సభలో పుస్తకాన్ని కథా రచయిత ఇనయతుల్లా సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ ఒక చిన్న దేశంపై సామ్రాజ్యవాద దేశాలన్నీ కలిసి యుద్ధం చేస్తూ పసిపిల్లల్ని, మహిళలను చంపుతూ ఆ దేశాన్ని నెత్తుటి మయం చేశాయని అన్నారు. ఈ దారుణా లను కవి చౌశా గొప్ప కవిత్వంగా రాశాడన్నారు. బిసాన్ ఓవ్ డా పాలస్తీనాలో జర్నలిస్టుగా పని చేస్తూ యుద్ధాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేస్తున్నారని, ఆమె వల్లనే ఆ దేశంలో జరుగుతున్న స్థితిగతులన్నీ మనకు తెలుస్తున్నాయని అన్నారు. పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకుడు ఇరిగినేని పుల్లారెడ్డి మాట్లాడుతూ మన దేశంలో మతోన్మాదులు పెట్రేగిపోతున్నారని, మతోన్మాదం బలమైన ఆయుధంగా మార్చుకొని పాలిస్తున్నారని అన్నా రు. లౌకిక సమాజాన్ని అందరం కలిసి నిర్మించాల్సిన అవ సరం ఉందన్నారు. ప్రముఖ కవి వెంకటకృష్ణ మాట్లాలుతూ కవి చౌశా ఇప్పటి వరకు తన రాసిన రచనలన్నీ వర్తమాన ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలే అన్నారు. ఆవాజ్ నాయకుడు ఇక్బాల్ మాట్లాడుతూ ఈ దేశంలో మతోన్మాద శక్తుల ఆటలు సాగవనే సందేశాన్ని భారత పాలకులకు ఇవ్వాలని అన్నారు. మహాప్రస్థానం మరో ప్రస్థానం సమూహం నిర్వహణలో జరిగిన ఈ సభను కవి కెంగార మోహన్ ప్రారంభించగా.. తొలి ప్రతులను కోడుమూరు ఆవాజ్ నాయకులు ముస్తఫా, యూసుఫ్ అందుకున్నారు.

జాతరలో దొంగల హల్‌చల్

- ఒక ఇన్నోవా కారు అపహరణ
- బంగారు గొలుసులు లాకెళ్లిన దొంగలు



అపహరణకు గురైన కారు

ఎమ్మిగనూరు టౌన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు జాతరలో దొంగలు హల్‌చల్ చేశారు. జాతర చూసేందుకు వచ్చిన భక్తులను లక్ష్యంగా దొంగలు తమ చేతివాటాన్ని ప్రదర్శించారు. పలువురి మెడలో ఉన్న బంగారు గొలుసులను లాకెళ్లారు. బాధితులు లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించారు. బుధవారం సాయంత్రం ఎమ్మిగనూరు నీలకంఠేశ్వరస్వామి రథోత్సవం జరిగింది. దాదాపు 1.50 లక్షల మందికి పైగా భక్తులు హాజరయ్యారు. రథం జరిగే సమయంలో పలువురు భక్తులు రథాన్ని లాగుతుండగా.. మిగిలిన భక్తులు భక్తితన్మయత్వంతో హరోం హర హర అంటూ ఆధ్యాత్మికతలో మునిగిపోయారు. ఆ సమయంలో భక్తుల్లో కలిసిపోయిన కొందరు దొంగలు మెడలో బంగారు చైన్లను తస్కరించినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. రథోత్సవాన్ని చూసేందుకు తెలంగాణ నుంచి వచ్చిన భక్తుడు తన ఇన్నోవా క్రిస్టా కారు(టీఎస్ 09 ఎఫ్‌యూ 2367) కారు తాళాలు రద్దీలో పోగొట్టుకున్నాడు. ఈ విషయం మైక్‌లో ప్రకటించారు. వచ్చి చూసే సరికి కారు కనిపించకపోవటంతో భక్తుడు ఖంగుతిన్నాడు. అలాగే ఓ వ్యాపారి మెడలో 3 తులాల బంగారు చైన్ లాకెళ్లారు. మరో ప్రైవేటు ఉద్యోగి 15 గ్రాముల బంగారు చైన్ కూడా దొంగిలించారు. ఇలా దాదాపు 12 మంది భక్తుల బంగారు చైన్లను తస్కరించారు. ఈ విషయాన్ని ఎమ్మిగనూరు టౌన్ సీఐ శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లగా.. ఒక ఇన్నోవా కారు దొంగలించారని, మరో నలుగురు వ్యక్తులు మాత్రమే తమ మెడలో బంగారు చైన్లు పోయినట్లు ఫిర్యాదులు ఇచ్చారని అన్నారు. ఈ దొంగతనాలపై సమగ్రంగా విచారించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

పారిశుధ్య కార్మికులు జాగ్రత్తలు తీసుకోవాలి

కర్నూలు న్యూసిటీ, జనవరి 16(ఆంధ్రజ్యోతి): నగరంలో తెల్లవారుజామున విధులు నిర్వహించే పారిశుధ్య కార్మికులు జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ ఎస్. రవీంద్రబాబు సూచించారు. గురువారం ధర్మపేట, గాంధీనగర్, చత్రీబాగ్, బొంగుల బజార్ తదితర ప్రాంతాలలో పారిశుధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రోగాల బారిన పడకుండా కార్మికులు రక్షణ దుస్తులు, చేతులకు గ్లౌస్‌లు, కాళ్లకు బూట్లు ధరించాలన్నారు. ప్రజారోగ్యంతో పాటు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.

పౌర గుర్తింపు సర్వే వేగవంతం చేయాలి


మాట్లాడుతున్న కమిషనర్ రవీంద్రబాబు

కర్నూలు న్యూసిటీ, జనవరి 16(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ప్రయోజనాలు పొందుతూ ఏ సచివాలయ పరిధిలో నమోదు కాని పౌరులను త్వరితగతని గుర్తించి, వారు తమ సచివాలయ పరిధిలో ఉన్నట్లు ధ్రువీకరించాలని కమిషనర్ ఎస్. రవీంద్రబాబు సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. గురువారం ఎస్‌టీబీసీ కాలనీలోని నూతన కౌన్సిల్ హాలులో సచివాలయ కార్యదర్శులతో సర్వే పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఇప్పటికి 80,853 మంది పౌరులు ప్రభుత్వ రికార్డుల్లో లేరని, వారిని వెంటనే గుర్తించి ఆయా సచివాలయ పరిధిలో ఉన్నట్లు నిర్ధారించాలన్నారు. ఈ నెలాఖరులోగా సర్వే పూర్తి చేయాలని, జాప్యం చేయకుండా సిబ్బంది పకడ్బందీగా సర్వే నిర్వహించాలని ఆదేశించారు. ఈ సర్వే త్వరితగతిన పూర్తి చేసేందుకు నగర పౌరులు సైతం సహకరించాలని కమిషనర్ కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ ఆర్‌జీవీ.కృష్ణ, ప్రత్యే అధికారులు సాధిక్, ఎం.కుమార్ పాల్గొన్నారు.

విమానాశ్రయానికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పెట్టాలి


నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరికి వినతి పత్రం అందజేస్తున్న రెడ్ల సంఘం నాయకులు

కర్నూలు న్యూసిటీ, జనవరి 16(ఆంధ్రజ్యోతి): కర్నూలు విమానాశ్రయానికి ఉయ్యాల్యవాడ నరసింహారెడ్డి పేరు పెట్టాలని ఏపీ రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పల్లె శ్రీధర్‌రెడ్డి కోరారు. గురువారం నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరిని ఆమె నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సంఘటన కార్యదర్శి టీప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు బీర్రుప్రతాప్‌రెడ్డి, బీవీ.సుబ్బారెడ్డి, రాజరెడ్డి, రంగారెడ్డి, మీనాక్షిరెడ్డి, జ్యోతిరెడ్డి, తిమ్మారెడ్డి తదితరులుపాల్గొన్నారు.

శనగలో పంటకోత ప్రయోగం


గ్రామంలో శనగపంటలో పంట కోత ప్రయోగం నిర్వహిస్తున్న వ్యవసాయ అధికారులు

గూడూరు, జనవరి 16 (ఆంధ్రజోతి): మండలంలోని కె నాగలాపురం గ్రామంలో రైతు వెంకట్రాముడు సాగు చేసిన శనగ పంటలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద పంటకోత ప్రయోగం నిర్వహించారు. గురువారం వ్యవసాయ శాఖ ఎంపీఈవో సుమతి ఆధ్వర్యంలో రైతు వెంకట్రాముడు సాగు చేసిన శనగ పంటలో 5 ఇన్‌టు 5 మీటర్లలో పంట కోత ప్రయోగం నిర్వహించారు. కార్యక్రమంలో డివిజనల్ డీవైఎస్‌వో భాస్కర్, ఎఎస్‌వో ఆదినారాయణ, ఏఈవో లక్ష్మీనారాయణ, ఎంపీఈవోలు త్రివేణి, నాగేష్, రంగన్న పాల్గొన్నారు.

అమీలియో హాస్పిటల్ రూ.3.85 లక్షల విరాళం


ఆడియో మెట్రీ యంత్రాన్ని సూపరింటెండెంట్‌కు అందజేస్తున్న అమీలియో హాస్పిటల్ ఎండీ డా. లక్ష్మీ ప్రసాద్

కర్నూలు హాస్పిటల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): అమీలియో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, కేఎంసీ పూర్వ విద్యార్థి డా.లక్ష్మీ ప్రసాద్ చాపె రూ.3.85 లక్షల విలువ చేసే వినికిడి పరీక్ష యంత్రం (ఇంపిడెన్స్ ఆడియోమెట్రి)ను విరాళంగా అందజేశారు. గురువారం సూపరింటెండెంట్ చాంబరులో జరిగిన కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కే.వెంకటేశ్వర్లు, ఈఎన్‌టీ విభాగపు హెచ్‌వోడీ డా. వీరకుమార్‌లకు డా.లక్ష్మీ ప్రసాద్ అందజేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కే. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అమీలియో హాస్పిటల్ అధినేత డా. లక్ష్మీ ప్రసాద్ సోషల్ రెస్పాన్స్ కింద లేటెస్టు ఆడియోమెట్రీ యంత్రాన్ని అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆసుపత్రికి వచ్చే సదరం రోగులకు ఈ మిషన్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎస్‌ఆర్‌ఎంవో డా.కే. సీతారామయ్య, సీఎస్‌ఆర్‌ఎంవో డా.బీవీ రావు, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ పి. సింధు సుబ్రహ్మణ్యం, డా.కిరణ్ కుమార్, ఈఎన్‌టీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా.హరికిరణ్ పాల్గొన్నారు.

కాలనీల్లో పరిశ్రుభత పాటించాలి: మంత్రి


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి టీజీ భరత్

కర్నూలు అర్బన్, జనవరి 16(ఆంధ్రజ్యోతి): నగరంలోని ప్రతి కాలనీలో పరిశుభ్రత, పచ్చదనాన్ని కాపాడాలని మంత్రి టీజీ భరత్ అన్నారు. గురువారం నగరంలోని మౌర్య ఇన్‌లో ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను మంత్రి టీజీ భరత్ ఆవిష్కరించారు. పసుపతి ప్రభాకర్ రావు, చింతా శ్రీనివాసులు ఆధ్వర్యంలో నగరంలోని సీతారామనగర్ ప్రజలు మంత్రిని సన్మానించారు. నగర అభివృద్ధి కృషి చేస్తానని మంత్రి భరత్ అన్నారు.

మూసుకుపోయిన మూడో కన్ను



నేరాలను తగ్గించేందుకు పోలీసులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. కోడుమూరు పట్టణంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు 18 నెలల నుంచి పని చేయడం లేదు. వాటికి మరమ్మతులు చేపట్టాలని అధికారులను కోరినా లాభం లేదు. ఎందుకంటే సీసీ కెమెరాలు పని చేస్తే తమకు వచ్చే ఆదాయం పోతుందని వాటి గురించి పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.


పాతబస్టాండ్‌లో...

- గతంలో దాతల సహకారంతో కెమెరాలు ఏర్పాటు చేసిన పోలీసులు
- ప్రస్తుతం పని చేయని సీసీ కెమెరాలు
- కోడుమూరులో పెరిగిపోయిన దొంగతనాలు
- పట్టించుకోని పోలీసులు


కోట్ల సర్కిల్లో నిరుపయోగంగా ఉన్న సీసీ కెమెరాలు

కోడుమూరు, జనవరి 16(ఆంధ్రజ్యోతి): కోడుమూరు పట్టణంలో నేరాలను అదుపు చేయలంటే సీసీ కెమెరాలు చాలా అవసరమని గతంలో ఇక్కడ పని చేసిన సీఐలు, ఎస్‌ఐలు దాతల సహకారంతో రూ.లక్షల వ్యయంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. పట్టణంలోని ప్రధాన రోడ్లు, ఆయా వీధుల్లో కలిపి సుమారు 25 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు. ప్రతి సీసీ కెమెరాను పోలీసులుస్టేషన్‌కు సీసీ కెమెరాలను అనుసంధానం చేసి స్టేషన్‌లోనే కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. స్టేషన్‌లో ఏర్పాటు చేసిన స్ర్కీన్‌లోనే ప్రజలు, నేర చరిత్ర కల్గిన కదలికలను పోలీసులు గుర్తించే వాళ్లు. దొంగతనాలు, దోపిడీ, రోడ్డు ప్రమాదాలు వంటి వివిధ కేసుల పరిష్కారానికి సీసీ కెమెరాలు ప్రధాన భూమిక వహించేవి. అయితే గత 18 నెలల నుంచి సీసీ కెమెరాల నిర్వహరణపై పోలీసులు దృష్టి పెట్టలేక పోయా రు. దీని ఫలితంగా పట్టణంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పని చేయక కరెంటు స్తంభాలకు, చెట్లకు నిరుపయోగంగా వేలాడుతూ కనిపిస్తున్నాయి. నిరుపయోగంగా ఉన్న సీసీ కెమెరాలు తమకు సంబంధం లేవని పోలీసులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. పోలీసులు నిర్లక్ష్యం వల్ల సీసీ కెమెరాలకు దాతలు విరాళాలు ఇచ్చిన సొమ్ము వృధా అయిందని ప్రజలు విమర్శిస్తున్నారు.

పట్టణంలో పెరిగిపోయిన దొంగతనాలు :

సీసీ కెమెరాలు పని చేయడం లేదని తెలుసుకొన్న దొంగలు పట్టణంలో హల్‌చల్ చేస్తున్నారు. ఇటీవల కాలంలో చిల్లర దొంగతనాలు పెరిగిపోయారు. ప్రధాన రోడ్ల వెంట ఉన్న షాపుల తాళాలు, షట్టర్లను పెకిలించి దొంగతనాలకు పాల్పడిన సంఘటనలు ఉన్నాయి. ఒకే రోజు రాత్రి మూడు నుంచి నాలుగు షాపుల్లో దొంగతనాలు జరిగిన సందర్భాలు ఉన్నాయి. తాళం వేసిన ఇండ్లను దొంగలు టార్గెట్ చేసి ఇంట్లో దొరికిన వస్తువులను దోచుకెళ్తున్నారు. ఇటీవల జరిగిన ఎన్నో దొంగతనాలు జరిగాయి ఇందులో కొన్ని కేసులు మాత్రమే పోలీసు స్టేషన్‌కు వచ్చాయి. మరి కొంత మంది స్టేషన్ వెళ్లినా ప్రయోజనం ఉండదని స్టేషన్ దృష్టికి రానివి కేసులు ఎన్నో ఉన్నాయి. మొన్నటికి మొన్న మాధవ పెట్రోల్ బంకు దగ్గర ఉన్న ఆటో, బైక్‌ల బ్యాటరీలు దొంగలు ఎత్తుకెళ్లారు. ఇదంతా పెట్రోల్ బంకు సీసీ కెమెరాలో చిత్రకరించబడింది. సీసీ కెమెరాలో దొంగను గుర్తించినప్పటికీ పోలీసులు ఇంత వరకు దొంగను పట్టుకోలేకపోయారు. దొంగతనం కేసుల్లో విషయంలో గతంలో సీసీ కెమెరాలను పరిశోధించి దొంగలను పట్టుకొన్న సందర్భాలు ఉన్నాయి. కానీ ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదు.

పట్టించుకోని చైన్‌స్నాచింగ్ కేసు



కోడుమూరు పట్టణంలో నివాసం ఉంటున్న ఒక మహిళా ఉపాధ్యాయురాలు వాకింగ్ అని తన బంధుమిత్రులతో సాయంత్రం వేళ ఒక మైదానంలో వాకింగ్ చేస్తుండగా... అందరూ చూస్తుండగా గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు నంబర్ లేని బైక్‌పై వచ్చి చైన్‌స్నాచింగ్‌కు పాల్పడ్డారు. ఉపాధ్యాయురాలి మెడలోని బంగారు గొలుసు లాక్కొని వెళ్లే సమయంలో స్నాచింగ్ చేతిలోంచి కింద పడిపోయింది. దీంతో గొలుసు దొరికింది.. అంటూ ఆ దొంగలను గుర్తించి పట్టుకొనే విషయంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు విమర్శలు వ్యక్తం చేశారు.

ఆకతాయిల ఆగడాలు పెరిగిపోయాయి

పట్టణంలో ఆకతాయిల ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. కొంత మంది ఆకతాయిలు రోడ్లపై అతివేగంగా బైక్‌లను నడుపుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అంతేకాకుండా బైక్‌కు ఎలాంటి నంబర్ లేకుండా తిరుగుతున్నారని తెలిసింది. ఆకతాయిలు మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ, కాలేజీ, స్కూళ్లు, హాస్టళ్ల దగ్గరకు వెళ్లి అమ్మాయిలనూ ఈవ్ టీజింగ్‌కు పాల్పడుతున్నారని తల్లిదండ్రులు ఆందోళన పడుతున్నారు. సీసీ కెమెరాలు లేకపోవడంతో ఆకతాయిలకు భయం లేకుండా పోయిందని ప్రజలు చెప్తున్నారు.

త్వరలో సీసీ కెమెరాలను వాడుకలోకి తీసుకొస్తాం



దాతల సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన విషయం వాస్తవమే. అయితే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం లేదని కొంత మంది తన దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయాన్ని పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే సీసీ కెమెరాలను వాడుకలోకి తీసుకొస్తాం.

– తబ్రేజ్, సీఐ కోడుమూరు.

సుప్రీంకోర్టు తీర్పు జగన్‌కు చెంప పెట్టు

టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి



కర్నూలు అర్బన్, జనవరి 16(ఆంధ్రజ్యోతి): వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు కక్ష సాధింపుతో చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులో బెయిలు రద్దు చేయాలని వేసిన పిటీషన్‌ను సుప్రీంకోర్టు కొట్టేసిందని, ఇది జగన్‌కు చెంప పెట్టు అని టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి అన్నారు. గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఏడాది సెప్టెంబర్ 9న స్కిల్ డెవలప్‌మెంట్‌లో రూ. 240 కోట్ల అవినీతికి పాల్పడ్డారన్న ఆరోపణతో సీఐడీని అడ్డం పెట్టుకొని అప్పటి సీఎం జగన్ నంద్యాలలో చంద్రబాబును అరెస్టు చేయించారని గుర్తు చేశారు. ఈ కేసులో అక్టోబర్ 31న హైకోర్టు బెయిల్ మంజూరు చేసిందని, దాన్ని రద్దు చేయాలని జగన్ తన అనుచరులతో సుప్రీం కోర్టును ఆశ్రయించారని అన్నారు. అయితే సుప్రీం కోర్టు ధర్మాసనం ఆ పిటీషన్‌ను డిస్మస్ చేసిందన్నారు.

దాడులపై చీఫ్ జస్టిస్‌కు ఫిర్యాదు

కర్నూల లీగల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రోజురోజుకు న్యాయవాదులపై దాడులు పెరిగిపోతున్నాయని, దాడులకు పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకునేలా ఆదేశించాలని కర్నూలు జిల్లా బార్ అసోసియేషన్ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు గురువారం విజ్ఞప్తి చేసింది. బార్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.కృష్ణమూర్తి, టీఎస్ రవికాంత్ ప్రసాద్ మాట్లాడుతూ అనంతపురం, పొన్నూరు న్యాయవాదులపై పోలీసులే దాడి చేశారని బాధ్యులైన పోలీసులపై ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. న్యాయవాదులపై దాడులను అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో సీనియర్ న్యాయవాదులు మోహన్‌బాబు, మాసిపోగు సుబ్బయ్య, గిత్తా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమం తనిఖీ



మాట్లాడుతున్న బి.లీలా వెంకటశేషాద్రి

కర్నూల లీగల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): స్థానిక సీ.క్యాంపులోని మన వృద్ధుల ఆశ్రమాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకటశేషాద్రి గురువారం తనిఖీ చేశారు. అక్కడున్న వారితో ఆయన మాట్లాడుతూ వయో వృద్ధులకు ప్రభుత్వం తరపున ప్రతి నెలా రూ.4వేల పింఛన్ ఇస్తుందని, ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన వృద్ధులను కోరారు. ఏమైనా సమస్యలుంటే లీగల్ సర్వీసెస్ హెల్ప్‌లైన్ నెంబర్.15000 ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చని ఆయన తెలిపారు. తనిఖీలో డా.రాయపాటి శ్రీనివాసులు, ఎన్జీవో న్యాయవాది పాపారావు, మన వృద్ధుల ఆశ్రమ నిర్వహకులు ఇస్మాయిల్ పాల్గొన్నారు.

రేపు హజరత్ మౌలాలి సాహెబ్ ఉరుసు

కర్నూలు రూరల్ జనవరి16(ఆంధ్రజ్యోతి): కర్నూలు మండలం దిన్నెదేవరపాడు గ్రామ పరిధిలోని జగన్నాథగట్టుపై వెలసిన హజరత్ మౌలాలి సాహెబ్ ఉరుసు ఈనెల 18వ తేదిన జరగనున్నట్లు దర్గా అభివృద్ధి కమిటీ సభ్యులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 18న (శనివారం) గంధం, 19న(ఆదివారం) సాయంత్రం 4గంటలకు ఉరుసు, కిస్తీలు 20వతేదిన(సోమవారం) ఉదయం 8గంటలకు పాతీహాలు వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కిస్తీ రోజున ఉదయం 11గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు భక్తుల సౌకర్యార్థం భోజనవసతి కల్పించనున్నట్లు వారు సూచించారు. కాబట్టి దిన్నెదేవరపాడు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలతో పాటు కర్నూలు, మండల, నగర వాసులు ఉరుసు కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై దర్గాను దర్శించుకొని పునీతులు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.

శిలా శాసనాలను పరిశీలించిన పురావస్తు అధికారులు


శిలాశాసనాన్ని పరిశీలిస్తున్న పురావస్తుశాఖ అధికారులు

సి. బెళగల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పోలకల్లు, మారభక్తునిదొడ్డి, బ్రాహ్మణదొడ్డి మాదాపురం దద్దనాలవంక గ్రామాలలోని పురాతన దేవాలయాలలో ఉన్న శిలా శాసనాలను పురావస్తుశాఖ అధికారులకు ఆయా గ్రామాలలోని ప్రజలు శిలాశాసనాల గురించి వివరించాలని గత నెలలో పురావస్తుశాఖ అధికారులకు విన్నవించుకోగా ఆయా గ్రామాల ప్రజల వినతి మేరకు పురావస్తు సహాయ సంచాలకురాలు వి రజిత ఆదేశాల మేరకు పురావస్తుశాఖ టెక్నిల్ అసిస్టెంట్ మహేంద్రనాయుడు గురువారం ఆయా గ్రామాలలోని శిలా శాసనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రామాలలో క్రీస్తు పూర్వం ప్రజలు ప్లేగు, కలరా వంటి వ్యాధులతో మృతి చెందడం వలన ఊళ్లను వదిలి వేరొక చోట గ్రామాలను నిర్మించుకున్నారని అన్నారు. అట్లా గ్రామాలను వదిలి వెళ్లిన చోట రాళ్ళపైన శిలా శాసనాలు ఉన్నట్లు తెలుస్తోందని అన్నారు. గ్రామం కనిపించకపోయినా ఈ శిలా శాసనాలు వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. గూడురు దగ్గర మారబండమాధవస్వామి, గుంటి రంగయ్యస్వామి, అంజనేయస్వామి దేవాలయాలలోని శిలా శాసనాలను పరిశీలించామన్నారు. క్రీస్తుపూర్వం 16 వ శతాబ్దంలోని శిలా శాసనాలు కొన్ని బయలు పడ్డాయన్నారు.


3వ శనివారం స్వచ్ఛత దినంగా పాటించాలి


వీడియో కాన్ఫరెన్స్‌లో హాజరైన జిల్లా కలెక్టర్, అధికారులు

కర్నూలు కలెక్టరేట్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛత దినంగా పాటించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయానంద్ కలెక్టర్లను ఆదేశించారు. గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయవాడ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మూడో శనివారం అనగా ఈ నెల 18వ తేదీ నుంచి రాష్ట్రంలో అ న్ని ప్రాంతాల్లోని గ్రామాలు, పాఠశాలు, కళాశాలలో స్వచ్ఛత దినంగా పాటించాలని అన్నారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ జారీ చేసే మార్గదర్శకాల మేరకు స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ మాట్లాడుతూ 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉన్న ప్రజాప్రతినిధులను స్వచ్ఛత కార్యక్రమంలో భాగస్వామ్యం చేసి ర్యాలీలు, మానవహారాలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ ప్రతి ఇంటికి వెళ్లి చెత్త సేకరించేలా చర్యలు తీసుకుంటామని, చెట్ల పొదలు నిర్మూలన, ఓవర్ హెడ్ ట్యాంకుల శుభ్రత మొదలైన కార్యక్రమాలు చేపడుతామని ప్రధాన కార్యదర్శికి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, జడ్పీ సీఈవో నాసరరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్ హాజరయ్యారు.

ఎంఆర్ కంపెనీ గుర్తింపును రద్దు చేయాలి

- జయరాజ్ ఇస్పాత్ స్టీల్ ప్లాంటు పరిశ్రమ ఎదుట కార్మికుల ధర్నా
- దిగివచ్చిన ఎంఆర్ కంపెనీ యాజమాన్యం


ఓర్వకల్లులోని స్టీల్ ప్లాంటు ఎదురుగా ధర్నా చేస్తున్న కార్మికులు, నాయకులు

ఓర్వకల్లు జనవరి 16, (ఆంధ్రజ్యోతి): జయరాజ్ ఇస్పాత్ స్టీల్ ప్లాంటు (ఉక్కు) పరిశ్రమలో ఉన్న ఎంఆర్ కంపెనీ కాంట్రాక్టు తీసుకుని పనులు చేయిస్తుందని, వెంటనే ఎంఆర్ కంపెనీ కాంట్రాక్టు గుర్తింపును రద్దు చేయాలని సీపీఐ మండల సహాయ కార్యదర్శి సుధాకర్, రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్, ప్రగతిశీల విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయ్యన్న డిమాండ్ చేశారు. గురువారం గుట్టపాడు సమీపాన వున్న జయరాజ్ ఇస్పాత్ పరిశ్రమ ఎదురుగా కార్మికులు, నాయకులు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. స్టీల్ ప్లాంటులో ఎంఆర్ కంపెనీలో పని చేస్తున్న కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా, ఇష్టానుసారంగా పనులు చేయిస్తున్నారని నాయకులు ఆరోపించారు. ఎస్‌ఐ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. కార్మికుల ధర్నాతో ఎట్టకేలకు యాజమాన్యం దిగి వచ్చింది. కార్మికులతో తమ ఇంట్లో చర్చలు జరుపుతామని కంపెనీ యజమాని చెప్పిన మాటను కార్మికులు తిరస్కరించారు. ధర్నా శిబిరం వద్దనే కార్మికులతో చర్చించి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. దీంతో యజమాన్యం ధర్నా వద్దకు వచ్చి కార్మికులతో చర్చించి హామీలు ఇచ్చింది. దీంతో కార్మికులు ధర్నాను విరమించుకున్నారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ మండలంలో పరిశ్రమలు వస్తున్నా.. స్థానికులకు మాత్రం ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదన్నారు. జయరాజ్ ఇస్పాత్‌లో పని చేస్తున్న ఎంఆర్ కంపెనీలో కార్మికులను వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. స్థానిక యువత వంద మందికి పైగా ఉద్యోగాలు చేస్తున్నా సక్రమంగా జీతభత్యాలు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు.

ప్రజలకు ఉచిత ఇసుకను అందించరా ?

మండల సర్వసభ్య సమావేశంలో అధికారులపై సభ్యుల ఆగ్రహం


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో రాముడు

కోడుమూరు, జనవరి 16(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక పాలసీ పేదోడికి వర్తించదా? హంద్రీనదిలో ఇసుక ఉన్నప్పటికీ ఎందుకు ప్రజలకు ఇసుకను అందించడం లేదని జడ్పీటీసీ రఘునాథ్‌రెడ్డి అధికారులపై మండిపడ్డారు. స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఉచిత ఇసుక విషయంలో రెవెన్యూ, ఎంపీడీవో, పోలీసులు, పంచాయతీ కార్యదర్శుల సమన్వయ లోపం కారణంగా ఇళ్లు కట్టుకొనే పేదవాడికి ఇసుక దొరకడం లేదన్నారు. పట్టణంలో ఆయా శాఖల అధికారులు సమావేశం ఏర్పాటు చేసుకొని ప్రజలకు ఉచిత ఇసుకను అందించాలని కోరారు. గ్రామాల్లో బెల్టుషాపులు విచ్చలవిడిగా పెరిగిపోయాయని, ఎక్సైజ్ అధికారులే బెల్టులను ప్రోత్సహిస్తున్నారని ప్యాలకుర్తి ఎంపీటీసీ సందప్ప ఆరోపించారు. మండల సమావేశానికి ఎక్సైజ్ శాఖ పోలీసులు హాజరుకాకపోవడం పట్ల ప్రజా ప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేశారు. మూడు నెలలకు ఒక్కసారి జరిగే మండల సమావేశంలో గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధులు ప్రశ్నించే తత్వం నేర్చుకోవాలని ఎంపీడీవో రాముడు అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రూతమ్మ, డిప్యూటీ తహసీల్దార్ రామాంజనేయులు, మండల ఇంజనీర్ గంగరాజు, సీడీపీవో వరలక్ష్మీ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రసాద్, వెలుగు ఏపీఎం సుబ్బరాయుడు, ఎంఈవో తైమూర్‌బాషా పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఓర్వకల్లు జనవరి 16, (ఆంధ్రజ్యోతి): ఓర్వకల్లులోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ప్రగతిశీల విద్యార్థి సంఘం నూతన క్యాలెండర్‌ను ఎంపీడీవో శ్రీనివాసులు ఆవిష్కరించారు. ప్రగతిశీల విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయ్యన్న మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు, నిరుద్యోగుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి సుధాకర్, ఆర్‌వీఎఫ్ రాష్ట్ర ఆనయకులు రవీంద్రనాథ్, రాజు, శేఖర్ పాల్గొన్నారు.

● ఓర్వకల్లు ఎయిర్‌పోర్టులో 2025 గుత్తి కోట సంరక్షణ సమితి రూపొందించిన క్యాలెండర్‌ను గురువారం ఎయిర్‌పోర్టులో ఎయిర్‌పోర్టు ఇన్స్‌పెక్టర్ శివశంకర్ ప్రసాద్ గుత్తి కోట సంరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు విజయభాస్కర్, గుత్తి కోట సంరక్షణ సమితి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సమితి కార్యదర్శి వీరేష్, నాయకులు శివకుమార్, ఆకుల ఫైయాజ్, బాలు, నాగయ్య పాల్గొన్నారు.

పీఆర్ ఇంజనీర్స్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

కర్నూలు న్యూసిటీ, జనవరి 16(ఆంధ్రజ్యోతి): పంచాయతీరాజ్ ఇంజనీర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. గురువారం జిల్లా పరిషత్ ఆవరణలోని విశ్వేశ్వరయ్య భవన్ ఎస్ఈ కార్యాలయంలో ఎస్ఈ వి. రామచంద్రారెడ్డి, అసోసియేషన్ రవీంద్రారెడ్డి, కార్యదర్శి సతీష్‌కుమార్‌లు డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఈరన్న, కోశాధికారి పార్థసారథి, కర్నూలు, ఆదోని ఈఈలు ఎస్‌సీఈ.మద్దన్న, డీసీ.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

19న కబడ్డీ సీనియర్స్ ఎంపిక పోటీలు

కర్నూలు స్పోర్ట్స్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): స్థానిక డీఎస్ఏ అవుట్‌డోర్ స్టేడియంలో ఆదివారం ఉదయం 9 గంటలకు సీనియర్ పురుషులు, మహిళల జిల్లా స్థాయి కబడ్డీ ఎంపిక పోటీలు ఉంటాయని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి, అసోసియేషన్ సెక్రటరీ ఆర్.సుభాకర్ గురువారం తెలిపారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు బరువు 80 కేజీలలోపు ఉండాలన్నారు. ఎంపికైన వారు విశాఖపట్నం అనకాపల్లిలో ఈ నెల 25 నుంచి 27 వరకు రాష్ట్ర స్థాయి సీనియర్ కబడ్డీ పోటీల్లో పాల్గొనంటారని తెలిపారు. ఆధార్‌ను తీసుకురావాలన్నారు. వివరాలకు 9701012329లను సంప్రదించాలని కోరారు.

అక్రమ మద్యం సీజ్

కోడుమూరు, జనవరి 16(ఆంధ్రజ్యోతి): అక్రమ మద్యం విక్రయిస్తున్న ఒక వ్యక్తిని గురువారం ఎక్సైజ్ పోలీసులు పట్టుకొన్నారు. స్థానిక ఎక్సైజ్ పోలీసు స్టేషన్‌లో సీఐ మంజుల మాట్లాడుతూ రవీంద్ర వైన్స్ సమీపంలో కోడుమూరు పట్టణానికి చెందిన షేక్‌హారూన్ అనే వ్యక్తి అక్రమంగా మద్యం అమ్ముతుండగా పట్టుకోవడం జరిగిందన్నారు. నిందితుడి నుంచి ఏపీకి చెందిన 9 క్వాటర్ మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని అరెస్టు చేశారు. ఎక్కడైన అక్రమ మద్యం అమ్ముతున్నట్లు తెలిస్తే ప్రజలు తమకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వాళ్ల పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

నిరుద్యోగులకు మూడు రోజుల శిక్షణ

ఆదోని అగ్రికల్చర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): నిరుద్యోగులకు వ్యాపార సామర్థ్యాలపై ఈనెల 21 నుంచి మూడు రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఆనంద్ రాజు గురువారం తెలిపారు. ఆర్ట్స్ కళాశాల రహదారిలోని, టీచర్స్ కాలనీ ఎంపీయూపీ పాఠశాలలో ఉన్న న్యాక్ శిక్షణ కేంద్రంలో ఈ శిక్షణ ఉంటుందని తెలిపారు. వివరాలకు రాజశేఖర్ సెల్ 9177413642 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

కార్యాలయం తరలింపు ఆపాలి



మేనేజర్‌కు వినతిపత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

దేవనకొండ, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): కడపలో వున్న ఏపీజీబీ ప్రధాన కార్యాలయం తరలింపును ఆపాలని సీపీఎం జిల్లా నాయకుడు వీరశేఖర్ డిమాండ్ చేశారు. గురువారం బ్యాంకు వద్ద ధర్నా చేశారు. హెడ్ ఆఫీసును కడప నుంచి తరలించటం ప్రభుత్వానికి తగదన్నారు. అనంతరం మేనేజర్‌కు వినతిపత్రం ఇచ్చారు. యుసుఫ్ బాషా, అశోక్, నాగేష్, బలరాముడు పాల్గొన్నారు.

టీడీపీ సీనియర్ నాయకుడి మృతి

తుగ్గలి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాతన గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు జయరాం చౌదరి (76) గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మనోహర్‌చౌదరి, తుగ్గలి నాగేంద్ర, బత్తిన వెంకట్రాముడు, పురుషోత్తం చౌదరి వెంకటస్వామి, తిరుపాల్ నాయుడు, వెంకట్రాముడు చౌదరి, రాతన శ్రీనివాసులు, సంజీవ నివాళులర్పించిన వారిలో ఉన్నారు.


జయరాం చౌదరి (ఫైల్)

డంపింగ్ యార్డు ద్వారా ఆదాయం

ఆలూరు, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): డంపింగ్ యార్డ్ ద్వారా పంచాయతీకి ఆదాయం సమకూరుస్తామని ఈవో ప్రభాకర్ రావ్ తెలిపారు. గురువారం పట్టణ శివారులోని, కురువల్లి చెత్త సంపద కేంద్రాలను పరిశీలించారు. వర్మి కంపోస్ట్‌ను రైతులకు విక్రయించి ఆదాయం తెస్తామన్నారు.


డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న ఈవో

తగ్గిన శనగ దిగుబడి : ఏవో


పంట కోత ప్రయోగం చేస్తున్న వ్యవసాయ అధికారులు

మద్దికెర, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది శనగ దిగుబడి తగ్గిందని వ్యవసాయ అధికారి యు.రవి అన్నారు. గురువారం మద్దికెర, బురుజుల గ్రామాల్లో పంట కోత ప్రయోగాలు చేశారు. ఎకరాకు కేవలం 2.74 క్వింటాళ్లు మాత్రమే వస్తుందన్నారు. అధిక వర్షాలు, తుపాన్ ప్రభావంతో దిగుబడి తగ్గిందని, జిల్లా అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో భోజరాజు, వ్యవసాయ సహాయకులు జాకీర్ హుశేన్, ఇన్సూరెన్స్ ఏజెంటు రవి, వీఆర్‌ఏ సుంకన్న, ఆనంద్, రైతులు సుధాకర్, ఎల్లప్ప, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

గుడిసె దగ్ధం

- రూ.లక్ష నగదు, నిత్యావసరాలు ఆహుతి


కాలి బూడిదైన నిత్యావసరాలు

దేవనకొండ, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కప్పట్రాళ్ల గ్రామం కొండగేరికి చెందిన ఈరమ్మ దీపం వెలిగించి వెళ్లగా ప్రమాదవశాత్తు నిప్పంటుకుని గుడిసె దగ్ధమైంది. బాధితురాలి కథనం మేరకు.. భర్త పదేళ్ల కిందట మృతిచెందడంతో తన ఇద్దరు కుమారులతో బతుకుదెరువు కోసం గుంటూరుకు వలస వెళ్లింది. సంక్రాంతి పండుగ కోసం ఐదు రోజుల కిందట గ్రామానికి వచ్చింది. గురువారం ఉదయం దీపం వెలిగించి, గ్రామ సమీపంలోని పొలంలో కూలీకి వెళ్లింది. మధ్యాహ్నం గుడిసెకు నిప్పంటుకోవడంతో చుట్టుపక్కల వారు గమనించి మంటలార్పారు. రూ.లక్ష నగదుతోపాటు, నిత్యావసరాలు దగ్ధమైనట్లు ప్రభుత్వం ఆదుకోవాలని బాధితురాలు కోరుతోంది

హైకోర్టు ఆదేశాలు పట్టించుకోరా?

అధికారులపై రైతు ఆవేదన


భూ పత్రాలు చూపిస్తున్న రైతు లాలూ స్వామి

హాలహర్వి, జనవరి16 (ఆంధ్రజ్యోతి): వారసత్వం కింద తనకు వచ్చిన భూమిపై రెవెన్యూ అధికారులు పెత్తనం చేస్తున్నారని రైతు లాలూ స్వామి ఆరోపించారు. గురువారం విలేకరులకు తన ఆవేదన తెలిపారు. బాధితుడి కథనం మేరకు.. శ్రీధర్ హల్ గ్రామంలో సర్వేనంబర్ 58-ఏలో 7 ఎకరాల భూమి తనకు తమ పెద్దల నుంచి వచ్చింది. దీన్ని సాగు చేస్తున్నానని, అయితే రీ సర్వే అనంతరం అధికారులు దాన్ని ప్రభుత్వ భూమిగా చెబుతూ అడ్డుకున్నారు. దీంతో ఏపీ హైకోర్టును ఆశ్రయించాడు. హైకోర్టు తనకే సానుకూలంగా స్పందించి, అధికారులను అడ్డుకోవద్దని సూచించింది. అయితే అధికారులు ఈ తీర్పును పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. విషయాన్ని తహసీల్దార్ నజ్మభాను దృష్టికి తీసుకెళ్లగా రికార్డుల ప్రకారం ప్రభుత్వ భూమిగా ఉందని, గత అధికారుల తప్పిదంతోనే ఆయన పేరు నమోదైందని సమాధానం ఇచ్చారు.

అభివృద్ధికి వైసీపీ అడ్డంకులు

- రహదారిని మంజూరు చేయించిన ఎమ్మెల్యే
- అడ్డుపడుతున్న వైసీపీ నాయకులు
- 50 ఏళ్లుగా సీసీ రోడ్డుకు నోచుకోని తేరుబజార్


సీసీ రోడ్డు నిర్మించనున్న పత్తికొండ తేరుబజార్ ప్రాంతం, ఇన్‌సెట్‌లో ఎమ్మెల్యే శ్యాంబాబు

పత్తికొండ, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): పట్టణ నడిబొడ్డులో ఉన్న తేరుబజార్‌లో 55 ఏళ్లుగా సీసీ రహదారి లేదు. స్థానికుల విన్నపంతో రహదారి దుస్థితని గమనించిన ఎమ్మెల్యే శ్యాంబాబు సీసీ రహదారిని మంజూరు చేశారు. ఇందుకు ఉపాధి, పంచాయతీ నిధులను ఉపయోగించుకోనున్నారు.

రహదారి నిర్మాణానికి గతంలోనే వినతులు..

తేరు బజార్ రోడ్డు నిత్యం రద్దీగా ఉంటుంది. ఈ వీధికి టీ సెంటర్‌గా పేరు ఉండటంతో ఉదయం, సాయంత్రం వేళల్లో స్థానికులు ఇక్కడికి వస్తుంటారు. గతంలో సీసీ రహదారిని నిర్మించాలని ప్రజలు ప్రజాప్రతినిధులకు, అధికారులకు వినతి పత్రాలు అందించారు. అయితే వాటిని ఎవరూ పట్టించుకోలేని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఎమ్మెల్యే శ్యాంబాబుకు వినతిపత్రం

తేరుబజార్‌లో సీసీ రోడ్డు నిర్మించాలని స్థానికులు గతనెలలో ఎమ్మెల్యే శ్యాంబాబును కలిసి సంతయాల సేకరణతో కూడిన వినతిపత్రాన్ని అందించారు.కాలువలు లేక మురుగునీటిలో నడవాల్సి వస్తోందని, రహదారి ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే తేరుబాజర్‌లో సీసీ రహదారి ఏర్పాటుచేయాలని పంచాయతీరాజ్, గ్రామ పంచా యతీ అధికారులను ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు సర్వేలు పూర్తిచేసి సీసీ రహదారి పనులను ప్రారంభించారు. కాగా ఇలా అడ్డకుంలు సృష్టించడంపై ఎమ్మెల్యే శ్యాంబాబు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం.

టీడీపీకి పేరు వస్తుందని..

రహదారి నిర్మాణం పూర్తయితే టీడీపీకి పేరు వస్తుందని భావించిన వైసీపీ నాయకులు ఆలయాల పేరుతో అడ్డుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రహదారికి ఇరువైనా ఆలయాలు, పీర్ల చావిడిలు ఉన్నాయి. దీంతో ఇదే అదనుగా వైసీపీ నాయకులు అడ్డంకులు సృష్టించడంపట్ల స్థాని కులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఇప్పటికే ఓవైపు మురుగు కాలువల నిర్మాణం కూడా పూర్తయింది. ఆలయాల వద్ద మురుగు కాలువలు నిర్మించవద్దని వైసీపీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

రెండువైపులా కాలువలు ఏర్పాటుచేయాలి



పూర్వం వేసిన బీటీ రహదారి ఆనవాళ్లు కూడా లేవు. కాలువలు లేకపోవడంతో రహదారి పైనే మురుగు ప్రవహించి దుర్వాసన వస్తోంది. ఎమ్మెల్యే శ్యాంబాబుకు పరిస్థితి విన్నవించిన వంఎటనే సీసీ రోడ్డును మజూరు చేయించారు. రోడ్డుకు ఇరువైపులా కాలువలు నిర్మించాలి. **- శ్రీకాంత్‌రెడ్డి, తేరుబజార్**

ఆలయాలు ఉన్నాయని కాలువలు వద్దంటే ఎలా?



ఎన్నో ఏళ్ల అనంతరం రహదారి నిర్మిస్తున్నారు. ఇన్నాళ్లకు మాకు మంచి రోజులు వచ్చాయని సంతోషిస్తున్నాం. ఆలయాలు వున్నాయని కాలువలు వద్దంటే ఎలా? మురుగు నీరు రోడ్డుపైకి చేరుతోంది. అధికారులు రెండువైపులా కాలువలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. **- పరమేష్, తేరుబజార్**

దుకాణాల్లో చేరేందుకు వ్యాపారుల అనాసక్తి

- భద్రత లేకపోవటమే కారణం


దుకాణాలను పరిశీలిస్తున్న డీఎల్‌పీవో వీరభద్రప్ప(ఫైల్)

ఆలూరు, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సంత మార్కెట్‌లో ఉన్న 27 దుకాణాలకు రెండు నెలల క్రితం బహిరంగ వేలం నిర్వహించారు. అధికారులు ఏడాది అద్దెను డిపాజిట్‌గా తీసుకొని ఈనెల 1న దుకాణాలు స్వాధీనం చేశారు. అయితే దుకాణాలకు కనీస భద్రత లేకపోవడంతో వ్యాపారం చేసేందుకు దుకాణదారులు వెనుకంజ వేస్తున్నారు. కాంప్లెక్స్‌కు ప్రహరీ ఏర్పాటు చేసి గేట్లు ఏర్పాటు చేస్తేనే వ్యాపారాలు చేసుకునే అవకాశం ఉంటుందని వ్యాపారులు అంటున్నారు. పాత బస్టాండ్ లోని కూరగాయలు, పండ్ల వ్యాపారులను సంతలోకి మారిస్తే వ్యాపారాలు అధికారులు ఆ దిశగా ప్రయత్నం చేయడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. తమకు అద్దె చెల్లింపులో సడలింపు ఇవ్వాలని, పెయింటింగ్ తదితర పనులు చేయించాలని దుకాణదారులు కోరుతున్నారు.

బీజేపీలో చేరిన చిన్నపెండేకల్ సర్పంచ్


ఎమ్మెల్యే సమక్షంలో బీజేపీలో చేరిన సర్పంచ్, అనుచరులు

ఆదోని టౌన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): చిన్న పెండేకల్ గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు, సర్పంచ్ జయరాం అనుచరులతో కలిసి గురువారం ఎమ్మెల్యే పార్థసారధి సమక్షంలో బీజేపీలో చేరారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో చేస్తున్న అభివృద్ధి పనులను చూసి తమ గ్రామం కూడా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో బీజేపీలోకి చేరుతున్నట్లు ఆయన తెలిపారు. త్వరలో ఎమ్మెల్యేను తమ గ్రామానికి ఆహ్వానించి, ఆయన సమక్షంలో మరికొందరు చేరేలా చూస్తామన్నారు. నాయకులు వెల్లాల మధుసూదన్ శర్మ, సింహం నాగేంద్ర, కళ్ళు పోతుల సురేష్, దిబ్బనకల్లు రంగా, కౌన్సిలర్ చిన్న, నాగలాపురం సర్పంచ్ నాగిరెడ్డి, ధనాపురం సర్పంచ్ చంద్ర, గోవిందు, బాబు, బాషా, శ్రీరాములు, నబీ రసూల్ పాల్గొన్నారు.

చెరువును అక్రమిస్తే చర్యలు


చెరువులో పాతిన రాళ్లను తొలగిస్తున్న సిబ్బంది

- ఎంఐ డీఈఈ చెన్నకేశవ్ నాయక్

ఆలూరు, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): చెరువును ఆక్రమించే వారిపై కేసులు నమోదు చేస్తామని ఆదోని సబ్ డివిజన్ మైనర్ ఇరిగేషన్ అధికారి చెన్నకేశవ నాయక్, జేఈ పణి హెచ్చరించారు. ఆలూరు చెరువు ఆక్రమణను గురువారం పరిశీలించి, రాళ్లను తొలగించారు. ఆలూరు సీఐ వెంకటచలపతి, తహసీల్దార్ గోవింద్ సింగ్‌కు ఈ విషయమై ఫిర్యాదు చేసినట్లు విలేఖరులకు తెలి పారు. ఇకపై చెరు వు స్థలం అన్యాక్రాం తం కాకుండా నిఘా ఉంచుతా మన్నారు. అనుమ తి లేకుండా చెరువు మట్టిని తరలిస్తే కేసులు నమోదు చేయిస్తా మన్నారు.

ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలి

ఆలూరు చెరువు ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని సీపీఎం నాయకులు హనుమంతు, షాకీర్, కృష్ణ, డీవైఎఫ్ఐ నాయకులు షైనా డిమాండ్ చేశారు. మైనర్ ఇరిగేషన్ డీఈఈ చెన్నకేశవ నాయక్‌ను కలసి వినతిపత్రం అందించారు. అక్రమణదారులపై కేసు నమోదు చేసి, ఇక్కడ సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మిచాలని కోరారు.

కందులు ఎప్పుడు కొంటారు?

మద్దికెర, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): కందులను ప్రభుత్వం ఎప్పుడు కొంటుందో చెప్పాలని సీపీఐ కార్యదర్శి నాగరాజు, రైతు సంఘం అధ్యక్షులు హనుమన్న ప్రశ్నించారు. గురువారం ఏవో రవికి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం కందును కొనుగోలు చేయకపోవడంతో వ్యాపారులు ధరలు తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. క్వింటం రూ.7వేలు కూడా పలకపోవడంతో రైతులకు దిక్కుతోచడం లేదన్నారు. ప్రభుత్వం రూ.7,500ల ప్రకారం కొనుగోలు చేయాలన్నారు. స్పందించిన ఏవో జిల్లా అధికారుల అనుమతి రాగానే కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు.

వలస బాట..

- పత్తికొండ నుంచి గుంటూరుకు బయలుదేరిన 20 కుటుంబాలు
- స్థానికంగా ఉపాధి లేకపోవడంతో తప్పలేదని ఆవేదన
- తల్లిదండ్రులతోపాటు విద్యార్థులూ... ప్రశ్నార్థకంగా వారి భవిష్యత్తు


పత్తికొండ నుంచి గుంటూరుకు వాహనాల్లో వలస వెళ్తున్న కూలీలు

పత్తికొండ టౌన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వీకే నగర్‌కు చెందిన 20 కుటుంబాలు పిల్లా పాపలతో గురువారం వలస వెళ్లారు. సంక్రాంతి పండుగ చేసుకుని, ఇక వలస బాట పట్టారు. ఇక్కడ పనులు లేవని, దీతో పొట్ట చేతపట్టుకుని గుంటూరుకు వెళుతున్నట్లు కూలీలు తెలిపారు. కూలీలతో పాటు వారి పిల్లలను కూడా తీసుకెళుతుండటంతో వారు బడికి దూరమయ్యారు. దీంతో చిన్నారుల చదువు అగమ్యగోచరంగా మారింది. విద్యార్థుల చదువు దెబ్బతినకుండా సీజనల్ హాస్టళ్లను ఏర్పాటు చెయ్యాలి. అయితే పత్తికొండలో ఎక్కడా సీజనల్ హాస్టళ్లు లేకపోవడంతో పిల్లల చదువు ఆగిపోతుంది. అధికారులు స్పందించి ఉపాధి కల్పించాలని, సీజనల్ హాస్టళ్లను ఏర్పాటు చేయాలని కూలీలు కోరుతున్నారు.

ఇక్కడ పనులు లేవు



ఉన్న ఊరిలో వ్యవసాయ పనులు ముగిసిపోయాయి. దీంతో పనులు లేక పిల్లా పాపలతో గుంటూరులోని పొలాల్లో మిరప కోసేందుకు వెళ్తున్నాం. ఏటా ఇలా వలస వెళ్లడం మాకు పరిపాటి. **- హుశేనమ్మ, కూలీ, వీకే నగర్, పత్తికొండ**

ఉపాధి పనులు లేవు



ఇంత వరకు ఉపాధి పనులు ప్రారంభించ లేదు. ఇప్పటి వరకు కుటుంబ మంతా వ్యవసాయ పనులకు వెళ్లేవారం. పొలాల్లో పనులు లేవు, దీంతో గుంటూరుకు వెళ్తున్నాం. **- సరోజమ్మ, కూలీ, వీకే నగర్, పత్తికొండ**

చదువు మానేసి వెళుతున్నా



నేను పత్తికొండ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాను. అమ్మ, నాన్న, అందరూ వలస వెళుతున్నారు. ఇక్కడ ఎవరూ లేకపోవడంతో తప్పలేదు. దీంతో చదువు మానేసి వెళుతున్నా. **- యువరాజు, 7వ తరగతి**

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం


పోటీలను ప్రారంభిస్తున్న ఏఎస్ఐ శివరామిరెడ్డి

వెల్దుర్తి, జనవరి 16(ఆంధ్రజ్యోతి): పదో తరగతి 2000-01 బ్యాచ్ పూర్వ విద్యార్థులు తమ స్నేహితుడు గంగ జ్ఞాపకార్థం సూపర్-8 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. గురువారం వెల్దుర్తి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఏఎస్ఐ శివరామిరెడ్డి పోటీలను ప్రారంభించారు. మొదటి బహుమతి రూ.20వేలు, రెండో బహుమతి రూ.10వేలు నిర్వాహకులు అందజేయ నున్నారు శ్రీనివాసులు, సురేశ్, సుమన్, రాహుల్, అనూప్, సూరి పాల్గొన్నారు.

పసుపు బోర్డుతో రైతులకు ఊరట

ఆదోని టౌన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): పసుపు బోర్డు ఏర్పాటుతో రైతులకు ఊరట కలిగిందని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మలేకార్ శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం మాట్లాడుతూ పసుపు రైతులకు సరైన ధర లభించక ఇప్పటికే రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. రైతుల విజ్ఞప్తి మేరకు ప్రధాని మోడీ పసుపు బోర్డు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

జిల్లాకు దామోదరం పేరు పెట్టాలి

మద్దికెర, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లాకు దివంగత మాజీ సీఎం దామోదరం సంజీవయ్య పేరు పెట్టాలని సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వైపీ వీరన్న డిమాండ్ చేశారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ దామోదరం సేవలను గుర్తించాలని, సీఎంకు ఫ్యాక్స్‌లో విన్నపాన్ని పంపామని అన్నారు.

రికార్డులు, లైసెన్స్ తప్పనిసరి : ఎస్ఐ

పత్తికొండ టౌన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): వాహనాల రికార్డులు, డ్రైవింగ్ లైసెన్సు కలిగిం ఉండాలని హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ఎస్ఐ వెంకటేశ్వరుల సూచించారు. గురువారం సాయంత్రం స్థానిక అంబేడ్కర్ సర్కిల్‌లో వాహనాల తనిఖీ నిర్వహించారు. రికార్డులు, లైసెన్సు లేని వారికి. హెల్మెట్ ధరించని వాహనదారులకు ఆన్‌లైన్‌లో జరిమానాలు విధించారు.

గోకులం షెడ్లతో పాడిరైతు అభివృద్ధి

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

- ఎంపీడీవో సువర్ణలత



పత్తికొండ టౌన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): గోకులం షెడ్ల నిర్మాణంతో పాడిరైతు అభివృద్ధి చెందుతాడని ఎంపీడీవో సువర్ణలత కోరారు. ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడారు.

ప్రశ్న: గోకులం షెడ్లకు ఎలా దరఖాస్తు చేసుకోవాలి?

జవాబు: పాడి రైతులు పశుసంవర్ధక శాఖ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలి. అనుమతి రాగానే ప్రతిపాదనలు పంపుతాం.

ప్రశ్న: మండలానికి ఎన్ని గోకులం షెడ్లు మంజూరయ్యాయి?

జవాబు: 66 గోకులం షెడ్లు మంజూరయ్యాయి. 44 పూర్తి కాగా, మిగతావి నిర్మాణంలో ఉన్నాయి.

ప్రశ్న: ఒక్కో గోకులం షెడ్డు నిర్మాణానికి ఎంత మొత్తం వెచ్చిస్తారు?

జవాబు: రెండు పశువులకు రూ.1.15 లక్షలు, నాలుగింటికి రూ.1.85లక్షలు, ఆరు పశువులకు రూ.2.35 లక్షలు ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు విడుదలవుతాయి.

ప్రశ్న: గ్రామాల్లో సీసీ రోడ్లకు నిధులు వచ్చాయా?

జవాబు: రాష్ట్రంలో నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి గ్రామ పంచాయతీలో సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టేందుకు పల్లె పండుగ ద్వారా సీసీ రోడ్ల నిర్మాణాలు సాగుతున్నాయి.

ప్రశ్న: మండలానికి ఎన్ని నిధులు వచ్చాయి?

జవాబు: రూ.3 కోట్లకు పైగా నిధులు మంజూరయ్యాయన్నారు.

ప్రశ్న: నిరుద్యోగుల ఉపాధికి నిధులు ఇస్తున్నారా?

జవాబు: బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు ఇస్తుంది. ఈ నెల 16వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

● ఎమ్మిగనూరు ● మంత్రాలయం

మంత్రాలయం మఠానికి పటిష్టమైన భద్రత

● డీఎస్పీ ఉపేంద్రబాబు


మాట్లాడుతున్న డీఎస్పీ ఉపేంద్రబాబు

మంత్రాలయం జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠానికి పటిష్ట భద్రతతో పాటు ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మిగనూరు డీఎస్పీ ఉపేంద్రబాబు అన్నారు. గురువారం రాత్రి కుటుంబ సమేతంగా రాఘవేంద్రస్వామిని దర్శించుకున్న అనంతరం విలేకరులతో మాట్లాడారు. సెలవు రోజుల్లో, గురువారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటం వల్ల పార్కింగ్ సమస్య రోజురోజుకు అధికమవుతుందని, శ్రీమఠం అధికారులు, రెవెన్యూ, పంచాయతీ అధికారులతో సమీక్షించి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రధాన రహదారుల్లో వాహనాలు నిలుపుదల చేయడం వల్ల సమస్యల తీవ్రమవుతుందని అన్నారు. దుకాణాల యజమానులు, భక్తులు సహకరించాలని కోరారు. అనంతరం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు డీఎస్పీకి శేష వస్త్రం, ఫలపుష్ప మంత్రాక్షితలు, పరిమళ ప్రసాదం ఇచ్చి ఆశీర్వదించారు. డీఎస్పీ వెంట ఎస్ఐ పరమేష్ నాయక్, మేనేజర్ వెంకటేశ్ జోషీ, శ్రీపతాచార్, ఐపి నరసింహమూర్తి, వ్యాసరాజాచార్‌లు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించక పోతే కఠిన చర్యలు

- కార్యదర్శి అనుమతి పత్రం తప్పనిసరి

గోనెగండ్ల, జనవరి 16(ఆంధ్రజ్యోతి): ఉచిత ఇసుక కోసం తవ్వకాలు, రవాణాలలో ప్రభుత్వ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని సీఐ గంగాధర్ తెలిపారు. గురువారం ఆయన మట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనలు పాటించక పోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఉచిత ఇసుక కావాల్సినవారు ఆయా గ్రామ సచివాలయం దగ్గర కు వెళ్లి పంచాయతీ కార్యదర్శితో ఇసుక అవసరాలను తెలియజేసి లిఖితపూర్వకంగా అనుమతి తీసుకోవాలని అందులో రవాణా వాహనం నెంబరు, డ్రైవర్ వివరాలు, ఎక్కడి నుంచి ఇసుకను తీసుకువెళ్లేది, ఎన్ని ట్రిప్పులు కావాలో తదితర వివరాలు రాయించుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌లో అందజేయాలన్నారు. ట్రాక్టర్ యజమానులు తప్పని సరిగా జీపీఎస్ సౌకర్యం కల్పించుకోవాలన్నారు. ఉచిత ఇసుకను తరలించే వాహనకు బ్యానర్ తప్పని సరిగా ఉండాలన్నారు. అక్రమ ఇసుక రవాణాకు ట్రాక్టర్లను పంపవద్దని ట్రాక్టర్ యజమానులను హెచ్చరించారు. ఉచితం మాటున ఇసుకను ఎక్కువ రేటుకు అమ్మకాలు జరిపితే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

న్యాయం చేయాలి

- పోలీసులకు ఫిర్యాదు చేసిన యువతి

కోసిగి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసగించాడని, తనకు న్యాయం చేయాలని ఓ యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్ఐ చంద్రమోహన్ తెలిపిన వివరాల ప్రకారం..కోసిగికి చెందిన ఓ యువతిని గోనెగండ్ల మండలం బైరుప్పల గ్రామానికి చెందిన యువకుడు ఆల్తాఫ్ హుశేన్ 2023లో పెళ్లి చూపుల కోసం వెళ్లాడు. అమ్మాయి ఫోన్ నెంబర్ తీసుకుని పలుమార్లు ఫోన్ చేసి దగ్గరయ్యాడు. పలు చోట్ల కలిసి తిరిగామని, తన జీవితంతో ఆటలాడుకుని మోసం చేశాడని ఆ యువతి ఫిర్యాదు చేసిందన్నారు. దాంతో ఆల్తాఫ్ హుశేన్‌పై సెక్షన్-69, అతడి అమ్మనాన్న, మరికొంత మందితో కలిపి మొత్తం ఏడుగురిపై సెక్షన్49 కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. యువతికి మహిళా సంఘాలు మద్దతు తెలిపి ఆల్తాఫ్ తల్లిదండ్రులపై కూడా కేసు నమోదు చేసేలా ఎస్ఐకి ఫిర్యాదు చేశారు.

డీలర్‌పై చర్యలు తీసుకోవాలి


తహసీల్దార్ శ్రీనాథ్‌కు వినతి పత్రం బసలదొడ్డి గ్రామస్థులు

పెద్దకడుబూరు ,జనవరి16(ఆంధ్రజ్యోతి): బసలదొడ్డి డీలర్‌పై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు హనుమన్న, అయ్యప్ప, రామాంజినేయులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనాథ్‌కు గ్రామస్థులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు పంపిణీ చేసే రేషన్ బియ్యం, చక్కెర, కందిపప్పు రేషన్ దుకాణంలో తక్కువ ఉండటంతో డీలర్ క్రిష్టారెడ్డిపై అధికారులు 6ఏ కేసు నమోదు చేశారన్నారు. అంతేగాకుండా గ్రామంలోని రేషన్ కార్డులకు వచ్చే జొన్నలను సైతం పంపిణీ చేయకుండా పక్కదారి పట్టిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. డీలర్‌పై నమోదు చేసిన కేసు వివరాలను ఉన్నతాధికారులకు పంపి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ తెలిపినట్లు వారు వివరించారు.

వలస వెళ్లిన మహిళ మృతి

మంత్రాలయం, జనవరి 16(ఆంధ్రజ్యోతి): కర్నాటకలోని మాన్వి గ్రామానికి వలస వెళ్లిన మంత్రాలయం మండలంలోని మాధవరం గ్రామానికి చెందిన తెలుగు యంకప్ప భార్య బసమ్మ(32) గుండెనొప్పి వచ్చి మృతి చెందింది. గ్రామంలో తీవ్రమైన కరువు రావడంతో భర్తను ఇంటి దగ్గర ఉంచి తన పిల్లలతో కలిసి మిరప పంట, పుచ్చకాయలు కోసేందుకు బసమ్మ మూడురోజుల క్రితం వలస వెళ్లింది. అక్కడ బుధవారం రాత్రి తీవ్రమైన గుండెనొప్పి రావడంతో ఆస్పత్రికి తీసుకొని వెళ్లేలోగా మృతి చెందింది. పిల్లలు, తోటి వలస కూలీలు గురువారం మృతదేహన్ని మాధవరానికి తీసుకొచ్చారు. సంక్రాంతి పండుగ పూట ఆ కుటుంబంలో విషాదచాయలు అలుముకున్నాయి. భర్త వికలాంగుడు కావటంతో ఇంటి బాధ్యతలు బసమ్మే చూసుకొనేది. మృతురాలికి ఇద్దరు కొడుకులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.


చింతకుంట గ్రామం నుంచి తెలంగాణకు వలస వెళ్తున్న కూలీలు


కోసిగి రైల్వేస్టేషన్‌లో వలస వెళ్తున్న కోసిగి నుంచి పలు గ్రామాలకు చెందిన వలస కూలీలు

పండుగ చేసి వలసబాట..

● ఒక్క రోజే కోసిగి నుంచి తరలిన 500 కుటుంబాలు ● బోసిపోతున్న గ్రామాలు

కోసిగి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): రెండు రోజుల క్రితం సంక్రాంతి పండుగ సందర్భంగా ఇళ్ల ముందు కళకళలాడిన గ్రామాలు.. పండుగ ముగిసిన తర్వాత పిల్లా పాపలతో పెద్దలు వలస బాట పట్టారు. కోసిగి మండలంలోని చింతకుంట, దుద్ది, భోంపల్లి, పల్లెపాడు, ఆర్లబండ, కామన్‌దొడ్డి, కడిదొడ్డి, వందగల్లు, బెళగల్, ఐరంగల్, కోసిగి తదితర గ్రామాల నుంచి గురువారం సుమారు 500 కుటుంబాలకు పైగా పిల్లా పాపలతో కలిసి కర్నాటక, తెలంగాణ ప్రాంతాలకు కూలీ పనుల కోసం సుగ్గిబాట పట్టారు. దాంతో గ్రామాల్లో ప్రజలు లేక బోసిపోతున్నాయి. పశ్చిమ ప్రాంతంలో ఉపాధి పనులు తక్కువగా ఉండటం, వలస కుటుంబాల్లో అధిక సంతానం కలిగి ఉండటంతో ఒకరి ఇద్దరికి స్థానికంగా పనులు దొరుకుతుండటం.. మిగతావారు వారిపైనే ఆధారపడి ఉండటం వల్ల కుటుంబాలను పోషించుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పక్క రాష్ట్రాలైన తెలంగాణ, కర్నాటకకు మిరప, పత్తి పంటల్లో కూలీ పనుల కోసం గురువారం ప్రత్యేక వాహనాలతో పాటు అలాగే రైళ్లలోనూ వలస కూలీలు తమ పిల్లలను వెంట పెట్టుకుని వలసబాట పట్టారు.

చివరి మజిలీకి కష్టాలెన్నో..

● శ్మశానానికి వరి పొలాలను దాటుకుని వెళ్లాల్సిందే!

మంత్రాలయం జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం మండలంలోని చెట్నహళ్లి గ్రామంలో చివరి మజిలీలో శ్మశానానికి వెళ్లాలంటే కష్టాలెన్నో పడాల్సిందే. గత ఐదేళ్లుగా ఇలా కష్టాలు ఎదుర్కొంటున్నా పాలకులు, అధికారులు పట్టించుకునే వారే లేరు. గురువారం ఈశ్వరమ్మ అనే వృద్ధురాలు మృతి చెందితే.. మంచంపై కూర్చోబెట్టి వరి పంటలో బురదలో వెళ్తూ కింద పడుతూ నానా ఇబ్బందుల మధ్య పాడేను మోస్తూ శ్మశానానికి చేరుకున్నారు. శ్మశానానికి దారి ఉన్నప్పటికీ కొంత మంది దారి సైతం అక్రమంగా సాగు చేస్తున్నారు. అధికారులకు ఈ విషయాన్ని ఎన్నిమార్లు చెప్పినా పట్టించుకోకపోవడంతో గ్రామంలో ఎవరైనా మృతి చెందిన ప్రతిసారి ఇలాంటి పాట్లు పడుతూ దహన సంస్కారాల్లో పాల్గొనాల్సిన దుస్థితి ఏర్పడింది. అధికారులు స్పందించి ఆక్రమణకు గురైన శ్మశాన స్థలం రహదారిని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.


మృతదేహాన్ని వరి పొలాల్లోంచి శ్మశానవాటికకు తీసుకెళ్తున్న కుటుంబ సభ్యులు

ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపోలో రోడ్డు భద్రత మాసోత్సవాలు


మాట్లాడుతున్న సీఐ శ్రీనివాసులు

ఎమ్మిగనూరు టౌన్,జనవరి 16 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఆర్టీసీ డిపోలో రోడ్డు భద్రత మాసోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. గురువారం ఆర్టీసీ డిపో మేనేజర్ అమర్నాథ్ అధ్యక్షతన జరిగిన మాసోత్సవాలకు ముఖ్య అతిథిగా సీఐ శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల పాటు జరిగే రోడ్డు భద్రత వారోత్సవాలు, రోడ్డు భద్రత పక్షోత్సవాలు, రోడ్డు భద్రత మాస ఉత్సవాలను జరపడం వల్ల డ్రైవర్లకు తమ విధులు ఎలా నిర్వర్తించాలో చెప్పుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి డ్రైవర్ విధులకు అరగంట ముందుగా వచ్చి బస్సును పరీక్షించుకోవాలన్నారు. బాధ్యత కలిగి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాల బారిన పడకుండా ఉండవచ్చన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ పంపాతి, బాలాంజనేయులు, ఎల్లప్ప, రఫీక్ డ్రైవర్లు, కండక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

నైతిక విలువలు నేర్పించాలి


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఇంద్రజాలకులు సామ్ గుంటి

ఎమ్మిగనూరు, జనవరి 16(ఆంధ్రజ్యోతి): చిన్నారులకు, విద్యార్థులకు, యువకులకు వినోదాన్ని పంచటంతో పాటు నైతిక విలువలను నేర్పించడం అంతర్జాతీయ ఇంద్రజాల ప్రదర్శకులు సామ్ గుంటి ప్రత్యేకత అని హైదరాబాద్‌కు చెందిన స్పందన ఫౌండేషన్ ప్రతినిధి సురేష్ అన్నారు. గురువారం పట్టణంలో స్పందన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉయ్ బ్యాక్ టు స్కూల్ క్యాంపును నిర్వహించారు. అంతర్జాతీయ ఇంద్రజాలికులు సామ్ గుంటి ఇంద్రజాల ప్రదర్శన ద్వారా వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలపై పిల్లలకు సామాజిక అవగాహన కల్పించారు. పిల్లలకు విద్యతో పాటు విలువలు నేర్పినట్లైతే సమాజంలో నైతికత పెరుగుతుందని, అప్పుడే దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. అంతేగాక పిల్లల్లో ఉన్న ప్రతిభ ఆధారంగా వారిని ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు ప్రవీణ్ కుమార్, ఎస్ నీలిమ, టూక్ జాన్సన్ పాల్గొన్నారు.

మారెమ్మదేవికి టీడీపీ నాయకుల పూజలు


మారెమ్మ ఆలయం వద్ద టీడీపీ నాయకులు

కోసిగి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): కోసిగి మండల కేంద్రంలోని 3వ వార్డు ఎస్సీ కాలనీలో మారెమ్మ దేవర సందర్భంగా అమ్మవారిని గురువారం టీడీపీ నాయకులు ఎన్.రఘునాథరెడ్డి, చూడి ఉలిగయ్య, ము త్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. టీడీపీ ఎస్సీ సెల్ నాయకుడు భవనాసి సొట్టయ్య ఆహ్వానం మేరకు అధిక సంఖ్యలో నాయకులు తరలివచ్చారు. మారెమ్మ ఆలయ కమిటీ పెద్దలు సొట్టయ్య, మాణిక్యరాజు, ముకురయ్య, రామప్ప, పరుశురాం, సుబ్బయ్య టీడీపీ నాయకులను సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు జ్ఞానేష్, నాడిగేని చిన్న తాయన్న, చింతలగేని నర్సారెడ్డి, రాజు, ఈరేష్, అర్జున్, లక్ష్మిరెడ్డి, పాలరాజు, రామాంజనేయులు, జొల్లు కోసిగయ్య, కొండగేని కోసిగయ్య పాల్గొన్నారు.

క్రీడలకు సహకారం


కార్యకర్తలతో కబడ్డీ ఆడుతున్న ఎమ్మెల్యే బీవీ

ఎమ్మిగనూరు టౌన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): క్రీడలకు, క్రీడాకారులకు కూటమి ప్రభుత్వం తమ వంతు సహకారం అందిస్తుందని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. పట్టణంలోని నీలకంఠేశ్వర స్వామి రథోత్సవం సందర్భంగా స్థానిక మాచాని ప్రభుత్వ కళాశాల మైదానంలో , ఇండోర్ స్టేడియంలో ప్రారంభమైన కబడ్డీ, షటిల్ టోర్నమెంట్‌లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి పేరుపై ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా కబడ్డీ, షటిల్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామని అన్నారు. క్రీడాకారులు క్రీడ స్ఫూర్తితో ఆడి గెలవాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్గనైజర్ బందె, ఉప్పర రవి, కుమార్, సురేష్ చౌదరి, జగదీష్, రఘు, ఇషాక్, అమాన్ తదితరులు పాల్గొన్నారు.



సందడే.. సందడి..


జనంతో కిటకిటలాడుతున్న తేరుబజారు ప్రాంతం

ఎమ్మిగనూరు, జనవరి 16(ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు పట్టణంలో జాతర సందడే.. సందడి.. ప్రధాన రహదారులన్నీ జాతరకు వచ్చిన జనంతో నిండిపోయి కనిపిస్తున్నాయి. తేరుబజారు జనంతో కిటకిటలాడింది. ఆప్రాంతంలో మిఠాయి దుకాణాల, పసుపు,కుంకుమ, వంటసామగ్రి, పిల్లల ఆటవస్తువులు, మహిళలకు సంబందించిన గాజుల, అలంకరణ వస్తువుల దుకాణాలు ఏర్పాటు చేశారు. దీంతో జనం వాటని కొనేందుకు భారీగా తరలివస్తున్నారు. శ్రీనివాస సర్కిల్, సోమేశ్వర సర్కిల్, తేరుబజారు ప్రాంతం జనంతో రద్దీగా మారింది. వివిధ గ్రామాల నుంచి వచ్చిన వారు తిరిగి వెళ్లేటప్పుడు గాజులు, పసుపు, కుంకుమతో పాటు మిఠాయిలు, బొరుగులు తీసుకెళ్తూ కనిపించారు. అలాగే మహిళలు అలంకరణ వస్తువులు కొనుగోలు చేస్తు కనిపించారు. మొత్తంగా పట్టణం జనసందోహంతో సందడి.. సందడిగా మారింది.


గాజులు కొనుగోలు చేస్తున్న మహిళలు


ఆహా..ఏమి రుచి

● నోరూరించే కడ్డీ మాంసం
● ఎమ్మిగనూరు జాతరలో ప్రత్యేకం.. ఇష్టంగా ఆరగిస్తున్న జాతర పర్యాటకులు




కడ్డీలకు మాంసంతో పాటు కలిపే మసాలను సిద్ధం చేసిన దృశ్యం

ఎమ్మిగనూరు, జనవరి 16(ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు జాతర అంటేనే గుర్తుకు వచ్చేది కడ్డీ మాంసం.. అలా రథోత్సవం అయిపోగానే మాంసం ప్రియులు కడ్డీ మాంసం వైపు పరుగులు పెడతారు. ఆహా ఏమి రుచి.. ఔరా మైమరిచి అంటూ మాంసం రుచిని ఆశ్వాదిస్తున్నారు. కడ్డీ మాంసం ఎంతో ప్రత్యేకత ఉంది. పంటలు ఇంటికి చేరాక సంక్రాంతి పర్వదినం తరువాత వచ్చే తొలి జాతర ఇది. జిల్లా నలుమూలనుంచే కాక రాయలసీమ జిల్లాలు, తెలంగాణ, కర్ణాటక ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో జాతరకు తరలివస్తారు. నెల రోజులకు పైగా జరిగే జాతరలో కాల్చిన కడ్డీమాంసం కోసం వచ్చేవారు ఉన్నారంటే అతిశయోక్తి కాదు. దీంతో మద్యం ప్రియులు అభిరుచికి అనుగుణంగా వారు ఇష్టపడేలా నిప్పులపై కాల్చి ఇస్తున్నారు. కడ్డీల మాంసం కిలో దాదాపు రూ. 800 నుంచి రూ.850 పలుకుతోంది.


నిప్పులపై మాంసాన్ని ఎర్రగా కాల్చుతున్న దృశ్యం

వ్యవసాయ పనిముట్లు సిద్ధం


విక్రయానికి సిద్ధంగా ఎద్దుల బండ్లు

ఎమ్మిగనూరు టౌన్, జనవరి 16(ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు నీలకంఠేశ్వర స్వామి జాతరలో వ్యవసాయ పనిముట్లు, పరికరాలు, ఎద్దుల బండ్లు తదితర సామగ్రి విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. వ్యవసాయానికి వినియోగించే ఇనుప కాడెలు, ఇనుప దంతెలు, బండ్లు, తదితర వస్తువులను రైతులు కొనుగోలు చేస్తున్నారు. రాయచూరు, బీదర్, సిరిగుప్ప తదితర ప్రాంతాల నుంచి వ్యాపారులు వ్యవసాయ పనిముట్లు, పరికరాలను జాతరలో విక్రయిస్తున్నారు. ఒక్కో ఎద్దుల బండి రూ.35 వేల నుంచి రూ.45 వేల వరకు విక్రయిస్తున్నట్లు వ్యాపారులు తెలిపారు.


విక్రయానికి వ్యవసాయ పరికరాలు

వెండి గజ వాహనంపై ప్రహ్లాదరాయలు

మంత్రాలయం, జనవరి 16(ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠంలో ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలు వెండి గజవాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. వేద పండితుల మంత్రోచ్చరణాలు, మంగళ వాయిద్యాల మధ్య వెండి గజవాహనంపై స్వర్ణ అంబారిలో ప్రహ్లాదరాయలను అధిష్టించి పీఠాధిపతి మహామంగళ హారతితో ఆలయ ప్రాంగణం చుట్టూ ఊరేగించారు. విద్యుత్ కాంతుల మధ్య గజవాహనం ఊరేగుతుండగా భక్తులు జయహో... గురు రాఘవేంద్ర... విజయహో....అంటూ పెద్దఎత్తున జయధ్వనులతో మఠం ప్రాంగాణం మార్మోగింది.

రాఘవరాయడికి పంచామృతాభిషేకం

వేద పండితుల మంత్రోచ్చరణాలు, మంగళవాయిద్యాల మధ్య రాఘవ్రేంద స్వామి మూల బృందావనానికి పంచామృతాభిషేకం నిర్వహించారు. బంగారు కవచం సమర్పణ సేవ రమణీయంగా చేశారు. రాఘవేంద్రస్వామి సజీవసమాధి పొందిన గురువారం శుభదినాన్ని పురస్కరించుకొని పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు ఆధ్వర్యంలో పండితులు పూజలు చేశారు. బంగారు, వెండి, పట్టు వస్త్రాలు, బెంగుళూరు నుంచి తెచ్చిన ప్రత్యేక పుష్పాలు, బంగారు కవచంతో చూడముచ్చటగా అలంకరించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.



మంత్రాలయంలో కిక్కిరిసిన భక్తులు

మంత్రాలయం రాఘవేంద్ర స్వామి భక్తులతో కిక్కిరిసింది. రాఘవేంద్రస్వామి ఇష్టమైన గురువారం కావటంతో వివిధ రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. అన్నపూర్ణ భోజనశాల, మహాముఖద్వారం, మధ్వమార్గ్ కారిడార్, ప్రధాన రహదారులు, రాఘవేంద్ర సర్కిల్, ఆర్‌టీసీ బస్టాండ్, నదీతీరం భక్తులతో కోలాహలంగా మారింది. గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. పరిమళ ప్రసాదం కోసం శ్రీమఠం అధికారులు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. రథోత్సవాల ఊరేగింపులో పాల్గొని భక్తులు పీఠాధిపతులు సుబుధేంద్ర తీర్థుల ఆశీస్సులు పొందారు.